


# ప్రముఖాంధ్ర

## ప్రపంచ తెలుగుల మానస పత్రిక

ఆగష్టు 2019

సంపుటి : 25 **296** సంచిక : 8




# హిందూ సాంప్రదాయంలో వృత్తి వర్ణాలే తక్క కులాలు లేవు; దళితులసలే లేరు!

**వేదాంతగోబ్రాహ్మణః స్యాత్ క్షత్రియో**
**వైశ్యోధనసమృద్ధః స్యాత్ శూద్రః సుఖమ వాప్నుయాత్!**

విష్ణుసహస్రనామం విపులంగా చాతుర్ వర్ణములనూ వివరిస్తూ, అందరూ సుఖంగా ఉండాలని కోరింది. వృత్తులే వర్ణాలయ్యాయి. వారి వారి బాధ్యతల్ని గుర్తుచేస్తూ, ఊరినందు ఏ శుభాశుభములు జరిగిననూ, ఒకరికొకరు పరస్పరమూ సహకరించుకోవాలని సూచించాయ్. స్నేహభావమే తక్క ద్వేషభావమునకు కించిత్ అవకాశం కూడా కల్పింపబడలేదు.

శూద్రులనే వారు తక్కువవారు కాదు. వారిలోనూ పలువృత్తి వర్ణాలు కల్పింపబడ్డాయ్. ఏ వర్ణంవారూ స్వతంత్రంగా బ్రతికే అవకాశం హిందూ సమాజంలో లేదు. ఒకరి తోడ్పాటును మరొకరు తీసుకొనిదే రోజువారీ జీవితం సాగని హైందవ ధర్మం మనది. ఇతర మతాలను కూడా ఇష్టపూర్వకంగా గౌరవించిన సమాజం హిందూ సమాజం. వర్ణపరంగా, వర్గపరంగా అనేక మంది అనేక సాంప్రదాయాల ప్రకారం అనేకమైన ఇష్టదైవాలను కొలుచుకునే అవకాశం హిందూ దేశంలోనే ఉన్నది. తిలక్, గాంధీ ప్రభృతులు తలపెట్టిన అహింసాయుత స్వతంత్ర సంగ్రామంలో ఎందరో హిందూ, బౌద్ధ, జైన, క్రైస్తవ, ముస్లిమ్, పార్సీ మతస్థులు కలిసి పోరాడారు కనుకనే స్వాతంత్ర్యం సిద్ధించిందనెడు సత్యాన్ని 'అందరూ గ్రహించాలి. అందరూ భారతీయులనేది హిందూ సిద్ధాంతం 'హిందుత్వం' ఎప్పుడూ ఎవరిపైనా పోరు సలుపలేదు, ఒరులను తమ మతంలో కలుపుకోవాలనెడి తలంపు కలిగి ఉండలేదు. అసలు హిందూత్వమనేది మతమే కాదు, ఓ సంస్కృతి, ఓ సాంప్రదాయం, ఓ సనాతన ధర్మం. 'నీవు ఏ దేవుణ్ణయినా ఏ దేవతనైనా పూజించు, కానీ ధర్మాన్ని తప్పకు, సత్యాన్ని విడనాడకు, హింసకు పాల్పడకు అన్నది హైందవ సిద్ధాంతం. క్షమ, సహనం, సత్యములనేవి ఆచరణీయ ధర్మాలు. అందుకే అనేక మతాలూ, ప్రార్థనా మందిరాలూ ఈ భారత గడ్డపై ఉనికిని సంపాదించుకోకలిగాయ్. ఆయా మతాలవారు పౌరసత్వాన్ని సంపాదించుకోకలిగారు. ఈ దేశం దండ యాత్రలకు గురియైనదే తక్క ఎవరిపైననూ దండయాత్రలు చేయలేదన్నది నగ్న సత్యం. దండయాత్రలు చేసిన మతస్థులనుకూడా క్షమించినది. కులమను కోవడం, కులద్వేషమూ, అస్పృశ్యతలనేవి సిగ్గుచేటు. దీన్ని పెద్దలెవరూ సహించ లేదు. శ్రోత్రియులైన బ్రాహ్మణులూ, ధనసమృద్ధిపరులైన వైశ్యులూ, రాచరికపు క్షత్రియులూ త్రిప్పికొట్టారు.

'జన్మతాజాయతే శూద్రః' పుట్టుకతో అందరమూ శూద్రులమేనయా-జ్ఞానం పండించుకుని బ్రహ్మజ్ఞానులము కావాలి. సంస్కారం పండించుకోవాలి. జ్ఞానం సంస్కారం పెంచుకున్ననాడు మనిషి మహాత్ముడవుతాడు, మాధవుడవు తాడు, మహిమాన్వితుడవుతాడు అంటూ సంస్కారవంతులైన నాయకులు, ఆచార్యులు, రచయితలు, కవులు చాటి చెప్పారు, సంస్కార ఉద్యమాలు చేబట్టారు.

కాంగ్రెసు తదితరులు రాజకీయ శాఖలుగా ఎప్పుడూ మారాయో అప్పుడే ఈ కులద్వేషాలు పెచ్చుపెరిగాయ్. అంతరాలను పెంచాయ్. అస్పృశ్యతను రగిలించాయ్. అనంతశయనం అయ్యంగార్, ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు, నాయకులు మల్లయ్యశాస్త్రి, పొట్టి శ్రీరాములు, సంస్కర్తలూ, గురజాడ అప్పా రావు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, ఉన్నవ లక్ష్మీనారాయణ వంటి రచయితలూ, గూడవల్లి రామబ్రహ్మం వంటి సినీ నిర్మాతలూ దీన్ని గర్హించారు. కొందరు ఉద్యమాలు లేవదీశారు. ప్రకాశం పంతులు గారు 'హరిజన్‌దే'యనీ, లక్ష్మీ నారాయణ పంతులు గారు 'మాలపల్లె'యనే నవలనీ, గూడవల్లి రామ బ్రహ్మంగారు 'మాలపిల్ల' సినిమాయనీ, మల్లయ్యశాస్త్రిగారు వాళ్ల వాడలకు వెళ్లి 'గాయత్రీ మంత్రోపదేశం' చేయడం, అనంతశయనం వంటివారు 'హరి జనులకు సహకార సంఘాలు వంటివి నెలకొల్పిననూ - ఈ జాడ్యం పూర్తిగా మాన్పడలేదు కానీ, బ్రాహ్మణ వైశ్య క్షత్రియ వర్ణాలపై 'వీరు' అనవసరమైన కక్షకార్పణ్యాలను పెంచుకోవడం జరిగింది. చరిత్ర, పురాణాల్లో లేని 'కులం' అనేది ఉత్పన్నమై, ద్వేషమనేది 'ఉప్పెన'లా ఎగసింది. దీనికి ఆజ్యం పోసి మంటలు లేపనిదే రాజకీయ వాదులకు రోజూ గడవదు, పత్రికలవారికి ప్రొద్దు పొడవదు, వారికి 'రొఖ్ఖం' చేసు కొనే ఏకైక మార్గం ఇదే. ప్రభుత్వానికీ పరమానందకరంగానే ఉంటుంది. అయితే ఇటీవల 'దళితులు' అనే పదం కదం త్రొక్కు తూంది. హిందూ సమాజంలో, హిందుత్వ సిద్ధాంతా లలో 'దళితులు' లేనేలేరు. వృత్తి వర్ణాలుకన్న మిన్నగా లేనివెలా పుట్టు కొని వచ్చాయో - ఎలా ఇవి సద్దు మణిగి, సర్వజనులూ సుఖశాంతులను పొందుతారో - ఆ సర్వేశ్వరుడే మార్గం సూచిం చాలి.



*బుధజన విధేయుడు*
*- గోటేటి శ్రీరామారావు*
**(ఏప్రియల్ 2008 ప్రముఖాంధ్ర)**


Founder Editor : **GOTETI SRI RAMA RAO**, Editor : **GOTETI VENKATESWARA RAO**
Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor
at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



# శ్రీ వేంకటేశుని సుప్రభాత సమయం, క్రమం మీకు తెలుసా?

ప్రతి రోజూ బ్రాహ్మీ ముహూర్తం (2.30 నుండి 3.00) గంటల మధ్యలో శ్రీవారికి సుప్రభాత సేవ జరుగుతుంది. ఆ సమయంలోనే 'సన్నిధిగొల్ల' దివిటీ పట్టుకుని ఉత్తర మాడవీధిలో ఉంటున్న వైఖానస అర్చకస్వామి ఇంటికి వెళ్తారు. వారు కూడా స్నానసంధ్యాది అనుష్ఠానాలన్నీ పూర్తిచేసుకుని సన్నిధిగొల్ల రాకకోసం ఎదురు చూస్తుంటారు. సన్నిధిగొల్ల శ్రీవారి ఆలయానికి విచ్చేయమని ఆయన్ను స్వాగతిస్తారు. అప్పుడు అర్చకులు శ్రీవారి బంగారు వాకిలి తెరవడానికి ఉపయోగపడే 'కుంచెకోల' అనే సాధనాన్ని తాళం చెవులను తీసుకుని శ్రీవారిని స్మరిస్తూ సన్నిధిగొల్లని అనుసరిస్తూ మహాద్వారం వద్దకు చేరుకుంటారు.

అర్చకస్వాములు మహాద్వారం వద్దకు రాగానే 'నగారా' మండపంలోని నౌబత్ ఖానా (పెద్ద పలకగంట)ని హెచ్చరికగా మోగిస్తారు.

ఆ ఘంటారావం తర్వాతే ముఖద్వారాన్ని తెరుస్తారు.

సన్నిధిగొల్ల వెంట నడుస్తున్న అర్చకులు ప్రధాన ద్వార దేవతా గణానికి మంత్రపూర్వక ప్రణామాలర్పిస్తూ ఆలయం లోపలికి ప్రవేశిస్తారు.

తమ వద్ద ఉన్న 'కుంచెకోల'ను, తాళం చెవుల్ని ధ్వజస్తంభం దగ్గరున్న క్షేత్రపాలక శిలకు తాకిస్తారు.

వారు క్షేత్ర పాలకులకు, ధ్వజస్తంభానికి నమస్కరించి, ప్రదక్షిణం చేసి వెండివాకిలి దాటి, బంగారు వాకిలి ముందు శ్రీవారిని స్మరిస్తూ నిలుచుంటారు.

సన్నిధిగొల్ల అర్చకులను అక్కడే వదిలి శ్రీవారి సన్నిధి వీధిలోని బేడి ఆంజనేయస్వామి గుడి వద్దనున్న పెద్ద జియ్యంగార్ మఠానికి వెళ్తారు.

ఆ సమయానికి జియ్యంగారు కానీ వారి పరిచారకుల్లో ఎవరైనా ఏకాంగి కానీ సిద్ధంగా ఉంటారు కాబట్టి వారిని తోడ్కొని సన్నిధిగొల్ల ఆలయానికి వెళ్తారు.

సరిగ్గా ఆ సమయానికి ఆలయ అధికారి పేష్కారు, శ్రీవారి సుప్రభాతాన్ని పఠించే వేదపండితులు అందరూ బంగారు వాకిలిముందు సిద్ధంగా ఉంటారు.

తాళ్ళపాక అన్నమయ్య వంశం వారిలో ఒకరు తంబూరతో స్వామివారికి మేలుకొలుపు సంకీర్తన పాడడానికి సిద్ధంగా ఉంటారు.

సుప్రభాత సేవ కోసం రుసుం చెల్లించిన భక్తుల్ని అప్పుడు బంగారు వాకిలి వద్దకు అనుమతిస్తారు. పైన పేర్కొన్న వారందరి ముందు అర్చకులు తమ దగ్గరున్న తాళం చెవితో గడియకు వేసిన తాళాన్ని తీస్తారు.

సన్నిధిగొల్ల పేష్కారు వద్దనున్న సీలువేసిన చిన్న సంచిలో ఉన్న తాళం చెవులతో, సీలువేసి ఉన్న మూడు పెద్ద తాళాలను తీస్తారు. తీసే సమయంలో అక్కడున్న అందరికీ చూపించడం ఆనవాయితీ.

తాళాలు తీసిన తర్వాత సన్నిధిగొల్ల బంగారు వాకిలి తెరచుకొని దివిటీతో లోనికి ప్రవేశిస్తారు. ఆ తర్వాతే అర్చకులు మధురస్వరంలో "కౌసల్యా సుప్రజా రామా ..." అంటూ సుప్రభాతం అందుకొంటూ లోనికి ప్రవేశిస్తారు.

ఆ తర్వాత మహంతు, మఠం వారు తెచ్చిన 'పాలు, చక్కెర, వెన్న, తాంబూలం' ఉన్న పళ్లెరాన్ని ఏకాంగి అందుకుని లోనికి తీసుకొని వెళ్తారు.

వారటు లోనికి వెళ్ళగానే బంగారు వాకిలిని దగ్గరకు వేస్తారు.

బంగారు వాకిలి ముందునున్న వేదపండితులు అర్చకులు సుప్రభాత గీతాలాపనాను కొనసాగిస్తారు.

సుప్రభాతంలో స్తోత్రం, ప్రపత్తి, మంగళాశాసనం పూర్తయిన తరువాత అన్నమయ్య వంశీయులు భూపాలరాగంలో ఒక మేలుకొలుపు కీర్తన గానం చేస్తారు.

సన్నిధిగొల్ల వద్దనున్న దివిటీ వెలుగులో అర్చకులందరూ రాములవారి మందిరానికి వేసిన తలుపు తాళాలను తీసి శయన మండపంలో పానుపుపై ఉన్న భోగ శ్రీనివాసమూర్తికి ప్రదక్షిణంగా సన్నిధికి చేరుకుంటారు.

దివిటీతో ముందుగా లోపలికి వెళ్ళిన సన్నిధిగొల్ల 'కులశేఖర పడి' వద్ద నిలిచి ఆ వెలుగులో శ్రీవారి దివ్యమంగళమూర్తిని తొలి దర్శనం చేసుకుంటారు.

ఆ తరువాత అర్చకులు, ఏకాంగి 'కులశేఖరపడి' దాటి లోపలికి ప్రవేశిస్తారు.

తరువాత సన్నిధిలోని దీపాలను వెలిగిస్తారు. అర్చకులు శ్రీవారికి పాద నమస్కారం చేస్తారు.

తరువాత శయన మండపంలో బంగారుపట్టు పరుపుపై పవళించి ఉన్న భోగ శ్రీనివాసమూర్తిని సమీపించి నమస్కరించి చప్పట్లు చరుస్తారు. ఆ విధంగా ఆయన్ని మేల్కొనవలసినదిగా ప్రార్థిస్తారు.

ఆపైన భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని జీవస్థానంలో ... మూల మూర్తి సన్నిధిలో వేంచేపు చేస్తారు.

ఆనంద నిలయంలో కులశేఖరపడి వద్దనున్న తెరవేసి అర్చకులు శ్రీవారికి దంతావధావన, ఆచమనాది అనుష్ఠాన క్రియలను సమర్పిస్తారు.

మహంతు మఠం వారు తెచ్చిన నవనీతం, పాలు, చక్కెరలను నివేదన చేసి, స్వామివారికి సుగంధ తాంబూలాన్ని సమర్పిస్తారు.

బంగారు వాకిలి ముంగిట్లో వేదపండితులు (సుప్రభాతం) మంగళా శాసనాన్ని ముగిస్తూ ఉండగా, లోపల అర్చకులు శ్రీవారికి నవనీత హారతి ఇస్తుంటారు. 'నవనీత హారతి' అంటే నివేదనాంతరం ఇచ్చే కర్పూర హారతిని నవనీత హారతి అని పిలుస్తారు. ఆ సమయంలోనే బంగారు వాకిళ్ళు తెరుస్తారు.

అపుడు శ్రీవారి పాదాలపై తులసీదళాలు, పుష్పాలు కూడా ఉండవు. భక్తులకు ఆపాదమస్తకం స్వామి దివ్యమంగళ విగ్రహ దర్శనం లభిస్తుంది. అందుకే ఈ దర్శనాన్ని 'విశ్వరూప సందర్శనం' అని భక్తితో పిలుస్తారు.

ఈ హారతి తరువాత అర్చకులు గత రాత్రి బ్రహ్మాది దేవతలు శ్రీవారిని అర్చించడం కోసం మూల సన్నిధిలో ఉంచిన బ్రహ్మతీర్థాన్ని, చందనాన్ని, శఠారిని తాము ముందుగా స్వీకరించి ఆ తరువాత జియ్యంగారికి, ఏకాంగికి ఇస్తారు. సన్నిధిగొల్లకు కూడా తీర్థం, శఠారితో పాటు నివేదన పళ్ళెంలోని తాంబూలాన్ని అర్చకులు అందజేస్తారు.

దీని తరువాత జియ్యంగారు, ఏకాంగి, సన్నిధిగొల్ల బంగారు వాకిలి వెలుపలకు వస్తారు. దేవస్థానం పరిచారికలు లోపలికి వెళ్ళి శ్రీవారి పాన్పును, మంచాన్ని బయటగల 'సబేరా' గదిలోకి తీసుకు వెళ్తారు.

సుప్రభాతం పఠించిన వేదపండితులు, అన్నమాచార్య వంశీయులు, మహంతు, మైసూరు సంస్థానం తరపు వారు ఇంకా స్వామి వారి కైంకర్యంలో పాల్గొన్న స్థానీయులు స్వామి వారి సన్నిధికి వెళ్ళి హారతి, తీర్థం, చందనం, శఠారి మర్యాదలు పొందుతారు. వీరందరికీ శ్రీవారికి నివేదించిన చందనం, వెన్న ప్రసాదంగా ఇస్తారు.

ఆ తరువాత ఆలయాధికారులు, సర్కారు (దేవస్థానం) వారి హారతి జరిపి తీర్థచందన నవనీత ప్రసాదం స్వీకరిస్తారు.

స్వామివారి సుప్రభాత సేవకోసం భక్తులు వరుసగా స్వామివారి సన్నిధికి వెళ్ళి ఆ దివ్యమంగళ మూర్తిని దర్శించి తీర్థం, శఠారులను స్వీకరిస్తారు. ●

# 'గురుపూర్ణిమ' సందర్భంగా
# సద్గురుస్మరణ...

మన తెలుగునేల, ఎందరో ప్రతిభావంతులకు జన్మస్థలం. కవులు, గాయకులు, వాగ్గేయకారులు, వాద్యకారులు, హరికథకులు, అవధానకర్తలు...ఒకరేమిటి? అయితే, ఈ విద్యలన్నింటినీ కరతలామలకం చేసుకొన్న శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులవారిని కన్నదీ తెలుగు నేలే! .

సంగీత, సాహిత్యాలలో ఆయన సవ్యసాచి కనుకనే 'సంగీత సాహిత్య కళానిధి' బిరుదం ఆయన్ని వరించింది. పుట్టింది కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో...1924 సంవత్సరంలో. తండ్రి జగన్నాథ తిరువేంకటాచార్యులుగారి వద్ద చిన్నతనంలోనే తర్క, వ్యాకరణ, మీమాంసాది శాస్త్రాలు, సంస్కృతాంధ్ర భాషలు, అవపోసన పట్టారు.



'గాయకసార్వభౌమ' పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి గురుకులంలో కృష్ణమాచార్యులవారి సంగీత శాస్త్రాభ్యాసం కొనసాగింది.వాయులీనం వీరి ప్రధాన వృత్తి. పంతులుగారి దగ్గర చేరే సమయానికే, చిన్న చిన్న కచేరీలకు వాయులీన సహకారం అందిస్తున్న ఆచార్యులుగారి వాద్యాన్ని, ఒక సందర్భంలో గురువుగారు వినటం తటస్థించింది. ఆ చిన్ననాటి సంఘటనను గుర్తుచేసుకుంటూ..' ఆరోజు మా గురువుగారు నా వాద్యంవిని, ఆనందంతో చిరునవ్వు చిందించటం, ఆయన మీసాలచాటునుండి నాకు కనబడింది. అదే నాకు వారిచ్చిన బహుమానం' అనేవారు ఆచార్యులుగారు.

గురువుగారి ఆశీస్సులతో, బెజవాడ ఆకాశవాణిలో నిలయవిద్వాంసునిగా ప్రవేశించారు.36 సంవత్సరాలపాటు ఆకాశవాణి కేంద్రానికి బహుముఖంగా తన సేవలను అందించారు. దక్షిణాది నుంచి వచ్చే జగద్విఖ్యాత విద్వన్మణులకు వాయులీన సహకారం, సోలో కార్యక్రమాలు, హరికథాగానం, గేయనాటక, యక్షగానాల రూపకల్పన, భక్తిరంజని, లలిత, దేశభక్తి గీతాలకు సంగీత నిర్దేశం, సంగీత రూపకాలు, సంగీత శిక్షణ, సూక్తిముక్తావళి, అమరవాణి, భాషాబోధన వంటి కార్యక్రమాల నిర్వహణ, అసంఖ్యాకమైన నాటకాలకు రేడియో అనుసరణ... ఈ విధంగా ఆచార్యులవారి పాత్రలేకుండా రేడియో కార్యక్రమాలే ఉండేవికావు.

'సాహితీ నందనవనంలో ఒక పారిజాతం' ఆచార్యులవారు.అనేక అవధానాలను సమర్ధవంతంగా నిర్వహించారాయన! వేలకొలదీ సభలలో ప్రధానవక్తగా తన వాక్పటిమతో సభికులనలరించారు.

ఇక, హరికథల విషయానికొస్తే... సంగీత, సాహిత్యాలలో అసమాన ప్రజ్ఞాదురంధరులు కావటంచేత,' త్యాగరాజ చరితం' వంటి కథలు ఆయననోటనే వినాలనిపించేవి. సంస్కృత హరికథలు అనేకం, వారి చేతిలో పురుడు పోసుకొని,' హరికథా చూడామణి' గా ఆయనకు గుర్తింపు తెచ్చాయి. కపిలేశ్వరపురంలోని హరికథా పాఠశాలకు తొలి ప్రాచార్యులు ఆచార్యులు గారే!

ఉత్తమశ్రేణి వాగ్గేయకారులాయన! నాటకప్రియ రాగంలోని 'మారజననీ' కృతిలో..' వసుమహితాం, సుమహితాం, మహితాం, హితాం, తాం'... అంటూ గోపుచ్ఛయతిలో లక్ష్మీదేవిని స్తుతించిన ఘనులాయన. అంతేకాదు. సాహిత్య సంబంధమైన ఛందశ్శాస్త్రంలోని గర్భకవిత్వాన్ని సంగీతంలో ప్రవేశపెట్టి, 'వాచస్పతి' రాగంలో 'శ్రీరమా రమణ'వంటి కృతులను వెలయిం చారు. ఈ కృతిని... ఆదితాళం లోనిదైనా, కొన్ని పదాలను తొలగిస్తే, రూపకతాళంలోనూ అర్ధవంతంగా పాడుకొనే వీలుంటుంది.

'గోదాస్తుతి', 'త్యాగరాజ గేయార్థకుంచిక', 'మృతసంజీవం' వంటి బహు గ్రంథాలను, నాటకాలను, శతకాలను, వ్యాస సంకలనాలను రచించారు.

విశిష్టాద్వైత మతప్రచార సారథిగా, పీఠాధిపతిగా, అనేక ప్రామాణిక గ్రంథాలను రచించారు. సంగీతపరంగా ఎన్నో విశేష పరిశోధనలు చేసి, ఎన్నో అపరిష్కృతాంశాలకు సాధికార పరిష్కారాలు చూపారు.

వాయులీనంలో 'ద్వారం'వారివలె, ఆచార్యులవారిదీ ఒక స్వయంశైలి. ఆకాశవాణిలో ఆయన అత్యున్నత టాప్ గ్రేడ్ విద్వాంసులు మాత్రమేకాదు, ఎందరో టాప్ గ్రేడ్ విద్వాంసులకు గురువుకూడా!

ఆచార్యులవారు అత్యంత నిరాడంబరులు. గొప్ప హాస్యప్రియులు. ఒకసారి, సంగీతమంటే పడని ఆయన మిత్రుడొకడు, 'ఆచార్యులుగారూ! మీ సంగీతంవాళ్లంతా ఉత్త సన్యాసులండీ' అన్నాడు కసిగా. వెంటనే తడుముకోకుండా ఆచార్యులవారు,' నిజమేనండీ..మేం ఎంతసేపు పాడినా చివరికి 'స'(షడ్జం)లోనే న్యాసం చేస్తాం. అంటే...చివరికి, 'స' కే వచ్చి, ఆగుతాం..కనుక మేం సన్యాసులమే' అని సమాధాన మిచ్చారు!

ఇంత ప్రతిభావంతులైన కృష్ణమాచార్యులవారికి, ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడెమీ వారి' గానకళా ప్రపూర్ణ' బిరుదు మినహా, ప్రభుత్వపరంగా ఏవిధమైన గుర్తింపూ లభించలేదు. మద్రాసు మ్యూజిక్ అకాడెమీ, ఆచార్యులవారిని 'ఉత్తమ వాగ్గేయకార' పురస్కారంతో 2005లో సత్కరించింది.

తన జీవితంలోని చివరి క్షణాలను సైతం, సంగీత, సాహితీ సేవకే అంకితం చేసిన ఆచార్యసుధీమణి, 24-8-2006న, శ్రీమహావిష్ణు సాయుజ్యాన్ని పొందారు.

– మోదుమూడి

*నా ఇంటికి టీవీ వచ్చినప్పుడు. పుస్తకాలు ఎలా చదవాలో మర్చిపోయాను.*
*బైక్ నా గుమ్మానికి వచ్చినప్పుడు, నేను ఎలా నడవాలో మర్చిపోయాను.*
*నా చేతిలో మొబైల్ వచ్చినప్పుడు, అక్షరాలు ఎలా రాయాలో మర్చిపోయాను.*
*కంప్యూటర్ నా ఇంటికి వచ్చినప్పుడు, నేను స్పెల్లింగ్‌లను మర్చిపోయాను*
*ఎసి నా ఇంటికి వచ్చినప్పుడు, చల్లని గాలి కోసం చెట్టుకిందికి వెళ్ళడం మానేశాను*
*నేను నగరవాసానికి అలవాటుపడి పుట్టిన పురి మట్టి వాసన మర్చిపోయాను.*
*బ్యాంకులు మరియు కార్డులతో వ్యవహరించడం ద్వారా, నేను డబ్బు విలువను మరచిపోయాను.*
*పెర్ఫ్యూమ్ వాసనతో, నేను తాజా పువ్వుల సువాసనను మరచిపోయాను.*
*ఫాస్ట్ ఫుడ్ రావడంతో, సాంప్రదాయ వంటకాలు రుచి మర్చిపోయాను.*
*దైనందిన జీవితంలో పరుగులుతీస్తూ ఎక్కడ ఆగాలో మర్చిపోయాను.*
*చివరగా నాకు వాట్సాప్ వచ్చినప్పుడు, ఎలా మాట్లాడాలో మర్చిపోయాను...*







# పార్లమెంట్‌ను దద్దరిల్లేలా చేసిన ముగ్గురు ఉక్కు మహిళలు

*'ముదితల్ నేర్వగ లేని విద్యగలదే ముద్దార నేర్పింపగన్' అన్న చందంగా ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లోనూ విజయపథంలో దూసుకుపోతున్నారు. దేశానికి కీలకమైన రక్షణ రంగంలోనే కాక, పరిపాలనా రంగంలో కూడా మహిళలు తమ సత్తా చాటడం నేడు మనం చూస్తున్నాం. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వంలో స్త్రీ శక్తిని చాటే విధంగా నిండు పార్లమెంట్‌లో సైతం ఢంకా బజాయిస్తున్న ముగ్గురు మేటి మహిళల గురించి తెలుసుకుందాం. నిండైన లక్ష్మీ కళతో, సంప్రదాయ భారతీయ కట్టుబొట్టుతో ఈ మహిళలు పార్లమెంట్‌లో పురుషులకు దీటుగా నిలబడి, దేశం తరపున ఎలుగెత్తి మాట్లాడడం వెనుక, జీవితంతో వారు రాజీ పడకుండా చేసిన పోరాటమే కారణమని వారి గురించి తెలుసుకుంటే మనకు స్పష్టమవుతుంది. ఆ ముగ్గురు మహిళలే స్మృతి ఇరానీ, నిర్మలా సీతారామన్, సుష్మా స్వరాజ్‌లు. వారి నేపథ్యాన్ని గురించిన వివరాల్లోకి వెళ్దాము.*

## స్మృతి ఇరానీ



కడు పేద కుటుంబం నుంచి వచ్చింది స్మృతి. ఆమె తండ్రి పంజాబీ తల్లి బెంగాలీ. వారిద్దరూ పెద్దలను ఎదిరించి, ప్రేమ వివాహం చేసుకుని, చేతిలో చిల్లిగవ్వ లేకుండా దక్షిణ ఢిల్లీ శివార్లకు వచ్చారు. ఒక పశువుల కొట్టాన్ని చూసుకునే పనిలో చేరారు. స్మృతి అక్కడే జన్మించింది. ఆమె తర్వాత మరో ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో, స్మృతి ఓపక్క చదువుకుంటూ మరోపక్క కుటుంబ బాధ్యతలు మోయవలసి వచ్చింది. ఇంటర్ తర్వాత పేదరికం వల్ల కళాశాలకు వెళ్లకుండా దూరవిద్యలో విద్యాభ్యాసం మొదలుపెట్టింది.

ఇంటి పనులన్నీ చేస్తూ పదహారేళ్ళ వయసులోనే ఢిల్లీ వీధుల్లో సౌందర్య సాధనాలను మార్కెటింగ్ చేసే ఉద్యోగం చేసేది. స్నేహితురాలి సలహాతో తన ఫోటోను ఎవరికీ తెలియకుండా మిస్ ఇండియా పోటీలకు పంపింది. ఆ పోటీల ఫైనల్స్‌కు ముంబై వెళ్లాల్సి వచ్చింది. తల్లిదండ్రుల అనుమతితో రెండు లక్షల రూపాయలు అప్పు చేసి, పోటీలకు తయారైంది.

చివరి ఐదు మందిలో స్థానం దక్కినా, మిస్ ఇండియా కిరీటం చేజారింది. చేసిన రెండు లక్షల రూపాయల అప్పు తీర్చేందుకు అనేక ఉద్యోగాలు చేసింది. బాంద్రా మెక్ డొనాల్స్‌లో పని చేసింది. ఇవన్నీ చేస్తూనే మోడలింగ్ అవకాశాల కోసం స్టూడియోల చుట్టూ తిరుగుతూ ఉంది. కొద్ది రోజుల తర్వాత ఓ సానిటరీ నాప్కిన్స్ ప్రకటనలో కనిపించే అవకాశం వచ్చింది. తర్వాత టీవీలో 2 సినిమా కార్యక్రమాలకు యాంకరింగ్ చేసింది. అవి చూసిన శోభాకపూర్ ఆమెను తన కుమార్తె అయిన ఏక్తాకపూర్‌కు పరిచయం చేసింది. దానితో ఆమె 'క్యూంకి సాస్ భీ కభీ బహూ థీ' అనే సీరియల్లో తులసి అనే పాత్రకు ఎంపికయి, ఎనిమిదేళ్ల పాటు సీరియల్‌లో కనిపించడం ఆమె జీవితాన్ని పెద్ద మలుపు తిప్పింది. టీవీ నటులకు అత్యుత్తమ అవార్డుగా భావించే ఇండియన్ టెలివిజన్ అకాడమీ అవార్డును వరుసగా ఐదుసార్లు అందుకుని ఆమె చరిత్ర సృష్టించింది. తర్వాత సొంతగా 'ఉగ్రాన్య ప్రొడక్షన్స్' అనే పేరుతో నిర్మాణ సంస్థను నెలకొల్పి అనేక టీవీ సీరియల్స్ నిర్మించింది.

స్మృతి తాతయ్య ఆర్ఎస్ఎస్ కార్యకర్త, తల్లి జనసంఘ్ కార్యకర్తగా ఉండేవారు. చిన్నప్పటి నుంచే స్మృతి ఆర్ఎస్ఎస్ సభ్యురాలు. నిర్మాతగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే రాజకీయ రంగంలో అడుగు పెట్టింది. 2003లో బిజెపి లో చేరింది. బిజెపి జాతీయ కార్యదర్శిగా, బిజెపి మహిళా కార్యదర్శిగా, బీజేపీ మహిళా విభాగానికి ఉపాధ్యక్షురాలిగా ఎదిగి, 2014లో మోడీ ప్రభుత్వం లో మానవ వనరుల శాఖకు మంత్రి అయింది. 2016 లో టెక్స్టైల్స్ మంత్రిగా, 2017-18 మధ్యకాలంలో సమాచార ప్రసారశాఖ మంత్రిగా పదవులు నిర్వహించి, ప్రస్తుతం మహిళా శిశు అభివృద్ధి శాఖామాత్యురాలిగా, అధికారంలో ఉంది.

2014 ఎన్నికలలో ఉత్తరప్రదేశ్‌లోని అమేథి నియోజకవర్గం నుంచి రాహుల్‌తో పోటీ చేసి ఓడిపోయి, 2019 ఎన్నికలలో అదే నియోజకవర్గం నుంచి ఆమె రాహుల్‌గాంధీపై విజయం సాధించింది.

2016లో ఆమె మానవ వనరుల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాజ్యసభలో రోహిత్ వేముల ఆత్మహత్య విషయంపై ప్రతిపక్షాల వారు పెద్ద గొడవ చేశారు. అప్పుడామె వాజ్‌పేయి గారి పద్యంతో మెదలుపెట్టి కొనసాగించిన ప్రసంగం అందరి నోళ్ళు మూయించింది.

'మనం విద్యాభ్యాసాన్ని రణరంగంగా మారిస్తే, విద్యార్థులని ఓటు బాంకులుగా చూస్తే, దారి తెలియక కొట్టుమిట్టాడుతున్న ఆ పిల్లలకు ఏం దారి చూపగలము. కానీ దేశాన్ని వినాశనం వైపు నడిపించేది ఏమిటంటే, ఒక విద్యార్థి మృతిని కూడా తమ కుటిల రాజనీతికి ఉపయోగించుకోవడమే. అందుకే న్యాయాన్ని, చట్టాన్ని తమ పని తాము చెయ్యనివ్వండి.'

కాని, వివాదాలు సద్దుమణగకపోవడంతో ఆమెను మరో శాఖకు బదిలీ చేసారు. అయినా ఆమె నిండు సభలో మాట్లాడిన విధానం కోట్లాది భారతీయుల్ని మంత్ర ముగ్ధులను చేసింది.

## నిర్మలా సీతారామన్

నిర్మలా సీతారామన్ 1959 ఆగస్టు 18న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జన్మించారు. తండ్రి నారాయణన్ సీతారామ్ రైల్వే ఉద్యోగి. తల్లి సావిత్రి గృహిణి. తండ్రి నుంచి క్రమశిక్షణ, తల్లి నుంచి పుస్తకపఠనం నిర్మలకు బాగా అబ్బాయి. మదురైలో స్కూలింగ్ పూర్తి చేశారు. తర్వాత తిరుచ్చిలోని సీతాలక్ష్మి రామస్వామి కాలేజీలో డిగ్రీ (బీఏ) పూర్తి చేశారు. పీజీ కోసం ఢిల్లీ వెళ్లారు. అక్కడ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో ఎంఏ (ఎకనామిక్స్) పూర్తి చేశారు. ఆ తర్వాత ఆమె ఇదే వర్సిటీలో జనరల్ అగ్రిమెంట్ ఆన్ టారీఫ్స్ అండ్ ట్రేడ్ అంశంలో ఎంఫిల్, ఆ తర్వాత పీహెచ్‌డీ (ఇండో-యూరోపియన్



టెక్స్‌టైల్ (ట్రేడ్ అంశంలో) పట్టాలు పొందారు.

ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడే, ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురానికి చెందిన పరకాల ప్రభాకర్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఆ తర్వాత వారిద్దరూ వైవాహిక బంధంతో ఒక్కటయ్యారు. వారికి ఒక కుమార్తె ఉంది. ప్రభాకర్ బీజేపీలో చేరి 2000లో ఆంధ్రప్రదేశ్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యారు.

తొలినాళ్లలో ఆమె 'ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్' ఆడిటింగ్ సంస్థలో సీనియర్ మేనేజర్‌గా పనిచేశారు. ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బీబీసీ లోనూ పనిచేశారు. 2003–05 మధ్యకాలంలో జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా పనిచేశారు. అత్తమామలు కాంగ్రెస్‌కు చెందినవారైనప్పటికీ బీజేపీ వైపు ఆకర్షితురాలు కావడానికి ఇది దోహదపడింది. జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా ఉండగా, 33% మహిళా రిజర్వేషన్ విధానానికి బీజేపీ శ్రీకారం



# సుష్మా స్వరాజ్

**భా**రతీయ జనతాపార్టీకి చెందిన మహిళా నేతలలో అగ్రగణ్యురాలైన సుష్మాస్వరాజ్ **1952**, ఫిబ్రవరి **14**న హర్యానా లోని అంబాలా కంటోన్మెంటులో జన్మించారు. కళాశాల విద్య వరకు స్థానికంగా అంబాలాలోనే అభ్యసించారు. ఆ తరువాత పంజాబ్ విశ్వవిద్యాలయం, చండీగర్ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.

**1970**లో రాజకీయ రంగప్రవేశం చేసిన సుష్మా విద్యార్థి సంఘం నాయకురాలిగా ఉంటూ ఇందిరాగాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి **1977**లో తొలిసారిగా హర్యానా రాష్ట్ర శాసనసభలో కాలుపెట్టారు. అదే సంవత్సరంలో కేంద్రంలో ఏర్పాటైన జనతా ప్రభుత్వంలో స్థానం సంపాదించారు. **1990**లో సుష్మాస్వరాజ్ రాజ్యసభకు ఎన్నికై జాతీయ రాజకీయాలలో ప్రవేశించారు. అంతకు ముందు **1980, 1984, 1989**లలో కార్నాల్ లోకసభ నియోజకవర్గం నుంచి పోటీచేసి పరాజయం పొందారు. **1996**లో ఈమె దక్షిణ ఢిల్లీ నియోజకవర్గం నుంచి 11వ లోక్‌సభకు ఎన్నికైనారు. **1996**లో **13** రోజుల అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వంలో సమాచార, ప్రసార శాఖ కేబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వహించింది. **1998**లో **12**వ లోక్‌సభకు మళ్ళీ రెండో పర్యాయం దక్షిణ ఢిల్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికై వాజపేయి రెండో మంత్రివర్గంలో మళ్ళీ అదే శాఖను చేపట్టినారు. మార్చి **19** నుంచి అదనంగా టెలికమ్యునికేషన్ శాఖ బాధ్యతలు కూడా నిర్వహించారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో విజయం సాధించడానికి **1998** అక్టోబర్లో సుష్మాస్వరాజ్‌ను భారతీయ జనతా పార్టీ అధిష్టానం కేంద్రమంత్రిమండలి నుంచి ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి పంపబడ్డారు. ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తొలి మహిళగా సుష్మాస్వరాజ్ రికార్డు సృష్టించినా, ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ పరాజయం పొందుటతో డిసెంబర్లో మళ్ళీ జాతీయ రాజకీయాలలోకి ప్రవేశించారు.

**1975**లో సుష్మాస్వరాజ్ వృత్తిరీత్యా న్యాయవాది అయిన స్వరాజ్ కౌశల్‌ను వివాహంచేసుకున్నది. వారి సంతానం ఒక కూతురు. భర్త స్వరాజ్ కౌశల్ సుప్రీంకోర్టు న్యాయవాదిగా, మిజోరాం గవర్నరుగా పనిచేశారు. బరోడా బాంబు పేలుళ్ళ కేసులో జార్జి ఫెర్నాండెజ్ తరపున వాదించి గెలిపించాడు.

ఏ అంశంపైనైనా అనర్గళంగా మాట్లాడగలగడం సుష్మా స్వరాజ్ ప్రత్యేకత. దేశానికి సంబంధించిన కీలకమైన పదవులను నిర్వహించేటప్పుడు, అనేకసార్లు ఆమె ప్రసంగాలకు పార్లమెంట్ చప్పట్లతో మారుమ్రోగిపోయింది. దేశంలోనే కాదు, విదేశాల్లో ఆమె చేసిన ప్రసంగాలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. భారత విదేశాంగ మంత్రిగా ఉన్నప్పుడు ఐక్యరాజ్య సమితిలో, ఆమె అన్ని దేశాల ప్రతినిధుల ముందు ధైర్యంగా పాక్ వైఖరిని ఎండగట్టింది. న్యూయార్క్‌లో సెప్టెంబర్ **27,2018** లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 73వ సెషన్‌లో సుష్మాస్వరాజ్ మాట్లాడుతూ, ఉగ్రవాదాలకు పాక్ ఆశ్రయమిస్తోందని, అమాయకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులను స్తుతిస్తూ, అమాయక ప్రజల రక్తం చూస్తోందని దుయ్యపట్టారు. ఆమె ప్రసంగాన్ని ప్రపంచం మొత్తం అలా చూస్తూ ఉండిపోయింది.

కేవలం మాటలే కాదు, ఆమె చేతల మనిషి. **2014** లో కేవలం ట్విట్టర్ లో ఒక ట్వీట్ ద్వారా ప్రజలు ఆమెకు తమ ఇక్కట్లను నివేదించుకుని సహాయం పొందేవారు. ఇంటర్నెట్ ద్వారా ఆమె ప్రజలకు సహాయపడిన సందర్భాలు కోకొల్లలు. **2019** దాకా ఆమె బాహ్య వ్యవహారాల శాఖ మంత్రిగా భారతదేశానికి సేవలు అందించి, ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేసుకున్నారు.

భారత దేశపు ఆడపడుచులుగా ఈ వనితలు సాధించిన ఘనత, వారి తీరుతెన్నులు ప్రస్తుత తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి, మరింత మంది మహిళలు రాజకీయాలలోకి వచ్చేలా స్ఫూర్తిని అందిస్తున్నాయి. వీరు చూపిన తెగువ, ప్రతిభ, సంతులనం అందరికీ అనుసరణీయం, ఆచరణీయం. జై హింద్!

*ఈసారి ప్రత్యేకంగా ఈ ముగ్గురు మహిళలను గురించి ఒక చక్కటి వ్యాసం ప్రచురించాలనుకున్నా. కానీ అంతలోనే సుష్మా స్వరాజ్ మననుండి దూర మవుతారని ఊహించలేదు. ఆవిడ లేని లోటుని పూడ్చడం చాలా కష్టం.*

చుట్టడం ఆమె రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పింది. జాతీయ కార్యవర్గంలో చేరాల్సిందిగా ఆమెను పార్టీ ఆహ్వానించింది. నిర్మలా సీతారామన్ మాత్రం 2006లో అధికారికంగా బీజేపీలో చేరారు. 2010లో నితిన్ గడ్కరీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో, ఆమె పార్టీ అధికార ప్రతినిధి బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఆమె బీజేపీ ప్రముఖుల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. 2014 నాటికి రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలోని ఆరుగురు బీజేపీ అధికార ప్రతినిధుల బృందంలో ఒకరిగా ఉన్నారు. 2014 ఎన్నికల తర్వాత మోడీ కేబినెట్‌లో సహాయమంత్రిగా చేరిన ఆమె, కేంద్ర రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

నిర్మలా సీతారామన్ భారతదేశ తొలి మహిళ రక్షణ శాఖ మంత్రి. 1980 నుంచి 1982 వరకు ప్రధాని హోదాలో ఇందిరాగాంధీ ఈ పదవిని నిర్వహించారు. సాధారణ సేల్స్ మేనేజర్ నుంచి అంచెలంచెలుగా ఎదిగి తాజాగా అత్యంత కీలకమైన దేశ రక్షణ మంత్రిస్థాయికి చేరిన ఏకైక వ్యక్తి నిర్మలా సీతారామన్!! అందునా.. పూర్తిస్థాయిలో దేశ రక్షణ మంత్రిత్వశాఖను చేపట్టిన తొలి మహిళ నిర్మలనే కావడం విశేషం.

అంతేకాదు, సుఖోయ్ యుద్ధవిమానంలో ప్రయాణించిన తొలి మహిళా రక్షణ మంత్రిగా నిర్మలా సీతారామన్ చరిత్ర సృష్టించారు. రక్షణ మంత్రిగా నిర్మలా సీతారామన్ ఆ పదవికే వన్నె తీసుకొచ్చేలా ప్రవర్తించారు. డోక్లాం వివాద సమయంలో కూడా అత్యంత చొరవ తీసుకుని ఆమె భారత-చైనా సరిహద్దుల్లో స్వయంగా పర్యటించారు. నౌకాదళానికి చెందిన దేశవాళీ విధ్వంసక నౌక ఐఎన్ఎస్ కోల్‌కతా, విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యలోకి ప్రవేశించిన నిర్మలా సీతారామన్ వాటి శక్తి సామర్థ్యాలు, పనితీరును స్వయంగా తెలుసుకున్నారు. భారతీయ వాయుసేన శక్తి సామర్థ్యాలను కూడా రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ స్వయంగా పరిశీలించారు.

రఫెల్ యుద్ధవిమానాల వివాదాన్ని అవకాశంగా తీసుకుని ఆమెపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో డిసెంబరు 12, 2018న ప్రతిపక్షం, ముఖ్యంగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేస్తున్న విమర్శల్ని సీతారామన్ తిప్పికొట్టారు.'ధరల వివరాలను మేం కాగ్‌కు ఇచ్చాం. పార్లమెంటరీ వ్యవస్థలో కాగ్ దానిని చూసి నివేదికను ప్రజా పద్దుల సంఘానికి పంపిస్తుంది. పీఏసీ పరిశీలన తర్వాత అది ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. ప్రమాణపత్రంలో మేం ఆ సమాచారాన్నే ఇచ్చాం. దానిని పరిశీలించి, సరి చేయాల్సిందిగా న్యాయస్థానాన్ని కోరుతున్నాం. కోర్టు నిర్ణయం కోసం నిరీక్షిస్తున్నాం' అని నిర్మల వివరించారు. పార్లమెంటులో రక్షణ మంత్రి నిర్మల సీతారామన్ నాలుగున్నర గంటల సుధీర్గ ప్రసంగంలో ఒక్క సీనియర్ మంత్రి కూడా ఆమె వెనుక లేకపోవటం గమనార్హం. ఆమె ఒక్కరే ఏకదాటిగా పార్లమెంటులో ప్రసంగించారు. సభికులు, ప్రజలంతా ఆమె వాగ్ధాటికి, విజ్ఞానానికి జేజేలు పలికారు.

ప్రస్తుతం ఆమె భారత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఒక్కరే మహిళా ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెజ్‌ను ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి చూస్తే ఇప్పటికి 48 ఏళ్లు గడిచిపోయాయి. 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై 5, 2019న ప్రవేశపెట్టి, యావద్భారతాన్ని గర్వపడేలా చేసారు.

**- భావరాజు పద్మిని**

## అసలు రోజుకు కనీసం ఒక్కసారైనా విష్ణు సహస్ర నామ పారాయణం చేయండి. ఫలితం మీకే స్పష్టంగా తెలుస్తుంది

ఓం నమో నారాయణాయ

ఓం నమో భగవతే వాసుదేవాయ

**విష్ణు సహస్ర నామ స్తోత్రము పారాయణ చేసిన అశ్వమేధ యాగం చేసినంత పుణ్యం కలుగుతుంది, ఆయురారోగ్యము కలుగుతుంది, పాపములు తొలగుతాయి.**

**స్తోత్రములో ప్రతి నామము అద్భుతం**

**మన నిత్య జీవితంలోని అన్నీ సమస్యలకు పరిష్కరాలు ఇందులో వున్నాయి**

**సర్వకార్యసిద్ధికి (27వ శ్లోకం), కళ్యాణప్రాప్తికి (32వ శ్లోకం), ఉద్యోగప్రాప్తికి (42వ శ్లోకం), దారిద్ర్య నాశనం కొరకు మరియు ధనప్రాప్తికి (46వ శ్లోకం) ఐశ్వర్యప్రాప్తికి (65వ శ్లోకం), విద్యాప్రాప్తికి (80వ శ్లోకం), సంతానప్రాప్తికి (90వ శ్లోకం), సర్వరోగ నివారణకు (103వ శ్లోకం), పాపములు నశించుటకు (106వ శ్లోకం), సుఖ ప్రసవమునకు (107వ శ్లోకం)**

**విష్ణు సహస్ర నామము మొత్తం చదివిన తదుపరి మీకు ఇందులో కావలసిన శ్లోకం 108 సార్లు పఠించవలెను.**

*చక్కర కలిపిన తియ్యని కమ్మని తోడు పెరుగు తెలుగు*
*చక్కని పలుకుల సొబగుల నడకల హంస హోయల బెడగు!*
*నన్నయ తిక్కన ఎర్రన పితికిన ఆవు పాల పొదుగు!*
*చదువుల తల్లికి సుమధుర శైలికి పుట్టినిల్లు తెలుగు!*
*హిమగిరి జలనిధి పదముల అమరిన జిలుగు వెలుగు తెలుగు*
*గణ యతి ప్రాసల రస ధ్వని శాఖల కవితలల్లు పులుగు!*
*నవ నవ పదముల కవితా రథముల సాగిపోవు నెలవు*
*అలవోకగ అష్టావధానములు సేయు కవుల కొలువు!*
*అల్లసాని అల్లికల జిగిబిగిని అమృతధార తెలుగు*
*జనాథుని కవితా సుధారలో అమర గంగ పరుగు!*
*రాయల కల్పనలో రామకృష్ణుని శిల్పములో*
*రస ధారయై ధ్రువ తారయై మన దేశ భాషలను లెస్సయై*
*దేవ భాషతో చేలిమిచేసి పలు దేశ దేశముల వాసికెక్కినది!*
*మన అక్షరాల తీరు మల్లెపాదు కుదురు*
*మన భాష పాల కడలి భావం మధు మురళి*
*అజంత పదముల అలంకృతం మన భాష! అమృత జనితం*
*'భారత భాష భారతి నుదుట తెలుగు భాష తిలకం!'*

- జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు

We Provide your comfortable Stay and Tasty Food Hospitality

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

Lovely Stay at Holy Tirupathi The Gateway of Lord Balaji

HOTEL MAYURA

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels@yahoo.co.in, Grams :

# వారానికి 7 రోజులు ఎందుకు??

రోజుకు 24 hours కదా hour అనే పదం ఎక్కడిది??

ఆదివారం తర్వాత సోమవారం ఎందుకు? మంగళవారం రావొచ్చుగా??

ఈ ప్రశ్నలకి జవాబు చెప్పేముందు

మనలో కూడా చాలా మందికి తెలియని విషయాలు తెలుసుకుందాం.

ప్రపంచంలో ఏ దేశానికి లేని జ్ఞాన సంపద మన సొత్తు.

ఎన్నో వేల లక్షల సంవత్సరాల నుండి...

'మిగతా దేశాలు వారు గ్రహాలు అంటే ఏంటో తెలియక ముందే నవ గ్రహాలను గుర్తించిన ఘనత మనదే.'

ఏ రోజు ఎప్పుడు సూర్యోదయం అవుతుంది?

ఎప్పుడు సూర్యాస్తమయం అవుతుంది?

ఎప్పుడు చంద్రగ్రహణం?

ఎప్పుడు సూర్యగ్రహణం?

'ఏ కార్తెలో ఏ పంట పండించాలి ఇవన్నీ కూడా మన భారతీయులు చేతి వేళ్ళు లెక్కలతో వేసి చెప్పినవే.' ఎటువంటి పరికరాలు టెలిస్కోపులు లేకుండా సాధించినవే..

'పైన ప్రశ్నకి జవాబు'

మన వాడుకలో ప్రతి రోజుకి ఒక పేరు ఉంది. ఆదివారము, సోమవారము, మంగళవారము, బుధవారము, గురువారము, శుక్రవారము, శనివారము. ఇవి ఏడు. ఇలా ఈ ఏడు రోజులకు ఏడు పేర్లు ఎందుకు పెట్టారు.

'ఆ పేర్ల నిర్ణయానికి ఒక శాస్త్రీయమైన పద్ధతి వుంది. నిర్దిష్టమైన పద్ధతిలో పూర్వ కాలంలో భారత మహర్షులు ఆ పేర్లను నిర్ణయించారు. ఆ పేర్ల నిర్ణయానికి శాస్త్రీయమైన కారణాలున్నందునే ఆ పేర్లే ప్రపంచ వ్యాప్తంగా ఆచరణలో నేటికి ఉన్నాయి.

భారత కాలమానంలో హోరా అనగా ఒక గంట అని అర్థం. దీని నుండి పుట్టినదే ఇంగ్లీషు HOUR. ఒక రోజుకు 24 గంటలుంటాయి, అంటే 24 హోరాలు. ఒక రోజులో ఉన్న 24 గంటలు (24 హోరాలు) కూడా ఏడు హోరాల చక్రంలో తిరుగుతాయి.. 'ఆ 7 హోరాలకి ఏడు పేర్లున్నాయి. అవి వరుసగా... (ఈ వరుసలోనే) శని, గురుడు, కుజుడు, రవి, శుక్ర, బుధ, చంద్ర హోరాలు ప్రతి రోజు వుంటాయి.

ఈ 7 హోరాలే ప్రతి రోజు 24 గంటల్లో ఉంటాయి... 7 గంటల కొకసారి ఈ 7 హోరాలు పూర్తీ అయ్యాక మళ్ళీ మొదటి హోరాకి వస్తుంది. అంటే శని హోరా నుండి చంద్ర హోరాకి మళ్లి శని హోరాకి...

ఉదాహరణకు ఆదివారము రవి హోరాతో ప్రారంభం అయి మూడు సార్లు పూర్తికాగా (3 సార్లు 7 హోరాలు 3 ని 7 వ 21 హోరాలు) 22 వ హోరాపేరు మళ్ళీ రవి హోరా వస్తుంది. 23 వ హోరా పేరు ఆ వరుసలో శుక్ర హోరా అవుతుంది.' 24 వ హోరా బుధ హోర అవుతుంది. దాంతో ఒక రోజు పూర్తవుతుంది.

'ఆతర్వాత హోరా 25వ హోరా. అనగా తరువాతి రోజు మొదటి హోరా దాని పేరు చంద్ర హోరా. అనగా సోమవారము. అనగా చంద్ర హోరాతొ ప్రారంభమౌతుంది.' ఏరోజు ఏ హోరాతో ప్రారంభమవుతుందో ఆ రోజుకు ఆ హోరా పేరున దానికి ఆ పేరు వుంటుంది.

చంద్ర హోరాతో ప్రారంభమైనది గాన అది సోమ వారము. ఈ విధంగానే మిగిలిన దినములు కూడా ఆయా హోరాల పేరన పేర్లు ఏర్పడతాయి.

జరవి (సూర్యుడు) హోరాతో ప్రారంభం రవివారం, ఆదిత్య అన్న కూడా సూర్యుడు పేరే.. సో ఆదివారం, భానుడు అన్న కూడా సూర్యుడే భానువారం (కర్ణాటక, తమిళనాడు లో భానువారం వాడుతారు) ఇలా ఆయా హోరాలు బట్టి రోజుల పేర్లు వచ్చాయి.

ఆదివారం తరవాత సోమవారం ఎందుకు రావాలి? మంగళవారమ్ రాకూడదా??

రాదు.... ఏందుకంటే ఆదివారం రవి హోరా ప్రారంభం అయ్యింది, తరువాత రోజు అంటే సోమవారం చంద్ర హోరాతో ప్రారంభం అయ్యింది కాబట్టి..

ఇది మన భారతీయుల గొప్పతనం. ఈ విషయాలు తెలియక మనల్ని మనల్ని చిన్న చూపు చూసుకుంటాం.

ప్రపంచంలో ఏ దేశమయినా మన పద్ధతి ఫాలో అవ్వాల్సిందే.. కానీ మనకి మాత్రం మనం అన్నా మన దేశమన్నా లోకువ...

ఇంత నిర్ధిష్టమైన పద్ధతిలో వారమునకు పేర్లు పెట్టారు. గనుకనే భారత దేశ సంప్రదాయాన్ని ప్రపంచమంతా అనుసరిస్తున్నది..

భారత భూమిలో జన్మించడం మన పూర్వ జన్మ సుకృతం. ●

## నవగ్రహాలకి ఇష్టం లేని పనులు..!!

అద్దం పుట్టడానికి చంద్రుడు కారణమట.

అందుకే అద్దములో వివస్త్రముగా చూచుకొనుట, వెక్కిరించుట చేయ కూడదు.

సర్వశాస్త్రములు తెలిసిన గురువు బృహస్పతి, ఎవరైనా గురువుని కించపరచితే గురుదేవునికి ఆగ్రహము కలుగుతుందట.

బుధుడికి చెవిలో వ్రేలు పెట్టి తిప్పుకుంటే కోపమట. అందునా బుధవారం అస్సలు చేయకూడదట. వ్యాపారాన్ని అశ్రద్ధ చేసిన, జ్ఞానం ఉంది అని విర్రవీగిన కోపమట.

శనికి పెద్దల్ని కించపరచిన, బాత్రూమ్స్ శుచిగా లేకపోయినా కోపమట. తల్లితండ్రిని చులకనచేసిన కోపమట. సేవక వృత్తి చేసిన, సేవచేసిన వారిని కాపాడతాడు.

పితృ దేవతలని దూషిస్తే రవికి కోపమట.

సూర్య దేవునికి ఎదురుగా మలమూత్ర విసర్జన దంతావధానం చేయకూడదట.

శుక్రుడికి భార్య/భర్త అగౌరవ పరచుకుంటే కోపమట. లక్ష్మీదేవి కృప లేకపోతే శుక్ర కృప కష్టమే.అమ్మకి శుచిశుభ్రత లేని ఇళ్లు మనుషులు నచ్చరుట.

గొడవలులేని ఇల్లు ఇష్టము.

అప్పు ఎగ్గొడితే కుజుడికి కోపమట.

వ్యవసాయ పరంగా మోసం చేస్తే ఊరుకోడట.

జ్ఞానం ఉంది కూడా పంచదానికి వెనకాడిన,

మోక్ష కారకుడు అయిన కేతువుకి పెద్దలకు మరణాంతరము చేయవలసిన కార్యములు చేయకపోతే కోపమట.

ఈయన జాతకంలో బాగోలేకపోతే పిశాచపీడ కలుగుతుంది.

రాహు వైద్య వృత్తి పేరుతో మోసగించినా, సర్పములని ఏమైనా చేసిన ఆయనకి కోపము కలుగునట.

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.

Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# తెలుగు సాహిత్యంలో ఎంతో ప్రసిద్ధి పొందిన పదపల్లవాలలో ఇవి కొన్ని. వీటిని ఎవరు రాశారో చూద్దాం.

1. "నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు నా ఇచ్చయేగాక నాకేటి వెఱపు"
– దేవులపల్లి కృష్ణ శాస్త్రి

2. "కప్పివుంచితే కవిత్వం విప్పి చెబితే విమర్శ"
– డా. సి.నారాయణరెడ్డి

3. "ఉదయం కానేకాదు అనుకోవడం నిరాశ ఉదయించి అట్లానే వుండాలను కోవడం దురాశ"
– కాళోజి

4. "గత కాలము మేలు వచ్చుకాలముకంటెన్"
– నన్నయ

5. "అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతినాపలేరు"
– సుబ్బారావు పాణిగ్రాహి

6. "రాజే కింకరుడగు కింకరుడే రాజగు"
– బలిజేపల్లి లక్ష్మీకాంతం

7. "వలపెరుంగక బ్రతికి కులికి మురిసేకన్న వలచి విఫలమ్మొంది విలపింపమేలురా"
– బసవరాజు అప్పారావు

8. "నిఖిలలోకమెట్లు నిర్ణయించినగాని తిరుగులేదు విశ్వనరుడ నేను"
– గుర్రం జాషువా

9. "అత్తవారిచ్చిన నీవు కోరగ వ్రాసి ఇచ్చినాను"
– కాళ్ళకూరి నారాయణరావు

10. "గాయపడిన కవి గుండెల్లో వ్రాయబడని కావ్యాలెన్నో"
– దాశరథి

11. "ప్రజకు రక్షలేదు పత్రికలేనిచో"
–నార్ల వెంకటేశ్వర రావు

12. "బావా, ఎప్పుడు వచ్చితీవు"
– తిరుపతి వెంకట కవులు

13. "తాంబూలాలిచ్చేశాను, తన్నుకు చావండి"
– గురజాడ

14. "మాకొద్దీ తెల్ల దొరతనము"
– గరిమెళ్ళ సత్యనారాయణ

15. "పరమేశా గంగ విడుము పార్వతి చాలున్"
– శ్రీనాథుడు

16. "ఇందు గలడందు లేడని సందేహము వలదు... ఎందెందు వెదకిచూచిన అందందే గలడు"
– పోతన

17. "నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా తోడబుట్టిన రుణం తీర్చుకుంటనే చెల్లెమ్మా"
– గద్దర్

18. "తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు" – శ్రీ శ్రీజ

19. "చిరునవ్వుల వరమిస్తావా చితినుంచి లేచొస్తాను మరుజన్మకు మాటిస్తావా ఈ క్షణమే మరణిస్తాను" – వెన్నలకంటి

20. "రావోయి బంగారి మావా నీతోటి రహస్యమొక టున్నదోయీ"
– కొనకళ్ల వెంకటరత్నం

21. "వనిత తనంత తా వలచివచ్చిన చుల్కన కాదె యేరికిన్"
– అల్లసాని పెద్దన

22. "ఏ గతి రచియించిరేని సమకాలము వారలు మెచ్చరేగదా?"
– చేమకూరి వేంకటకవి

23. "ఎందరో మహానుభావులు అందరికీ వందనములు"
– త్యాగయ్య

24. "రాజుల్ మత్తులు, వారిసేవ నరకప్రాయంబు……"
– ధూర్జటి

25. "ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురు……"
– బద్దెన

26. "భూమినాదియనిన భూమి ఫక్కున నవ్వు దానహీను జూచి ధనము నవ్వు"
– వేమన

27. "నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లీ"
– కంచర్ల గోపన్న

28. "పల్లెటూరి పిల్లగాడా పసులగాసే మొనగాడా"
– సుద్దాల హనుమంతు

29. "నువ్వు ఎక్కదలచుకున్న రైలు ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు"
– ఆరుద్ర

30. "తల్లి ఒక్కతె మనకు తెలుగోడా సవతిబిడ్డల పోరు మనకేలా"
– వేములపల్లి శ్రీ కృష్ణ

31. "వీరగంధము తెచ్చినారము, వీరుడెవ్వడొ తెల్పుడీ"
– త్రిపురనేని రామస్వామి

32. "మాదీ స్వతంత్రదేశం మాదీ స్వతంత్ర జాతి"
– బాలాంత్రపు రజనీకాంతరావు

33. "ఉప్పొంగిపోయింది గోదావరీ తాను తెప్పున్న ఎగిసింది గోదావరీ"
– అడవి బాపిరాజు

34. "కూర్చుండ మా యింట కురిచీలు లేవు"
– కరుణశ్రీ

35. "ఊరు మనదిరా ఈ వాడ మనదిరా పల్లె మనదిరా ప్రతి పనికి మనమురా నడుమ దొర ఏందిరో వాని దూకుడేందిరో"
– గుడ అంజయ్య

36. "మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే మమ్మల్ని విభజించి పాలిస్తోంది"
– సావిత్రి

39. "నా దేశాన్ని గూర్చి పాడలేను నీ ఆదేశాన్ని మన్నించలేను
– బాలగంగాధర తిలక్

40. "ఎక్కువ కులజుడైన హీనకులజుడైన నిక్కమెరిగిన మహానిత్యుడే ఘనుడు"
– అన్నమయ్య

41. "ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాససంత్రస్తులై"
– ఏనుగు లక్ష్మణ కవి

42. "అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ"
– పాలగుమ్మి విశ్వనాథం

43. "కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ
– చలం

44. "వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి అయినా, గిన్నెలన్నిటిపైనా మా నాన్న పేరే"
– విమల

45. "గుండె గొంతుకలోన కొట్లాడుతాది కూకుండనీదురా కూసింతసేపు"
–నండూరి సుబ్బారావు

46. "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా కానరాడు మానవత్వం ఉన్నవాడు"
– అందెశ్రీ

47. "చెరువులో దూకనా చెరువయ్యిపోదునా ఉరిపోసుకొందునా ఉరితాడు అవుదునా"
– చెరబండరాజు

48. 'ఎంత చక్కనిదోయి ఈ తెలుగుతోట! ఎంత పరిమళమోయి ఈ తోటపూలు!'
– కందుకూరి రామభద్రరావు

**"తెలుగదేలయన్న దేశంబు తెలుగేను తెలుగు వల్లభుండ... దేశభాషలందు తెలుగు లెస్స".**

(శ్రీకృష్ణదేవరాయలు)...

**వీరినందరినీ మీ పిల్లలకు పరిచయం చేయండి..**

# అమ్మ.. మా కోసం సర్వం త్యాగం చేసింది

*డాక్టర్ నోరీ దత్తాత్రేయుడు... ఎన్నో క్లిష్టమైన క్యాన్సర్‌లను నయం చేసిన చేయి ఆయనది. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ప్రముఖులను క్యాన్సర్ బారి నుంచి కాపాడిన తెలుగుతేజం ఆయన. అమెరికాలో ఉంటూ క్యాన్సర్ చికిత్స విధానాన్ని కొత్త పుంతలు తొక్కించిన డాక్టర్ నోరీ చిన్ననాటి జ్ఞాపకాలు... వైద్య వృత్తిలో అనుభవాలు... కుటుంబ విషయాలు.. ఆయన మాటల్లోనే..*



**మా** స్వస్థలం కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు. పుట్టింది మంటాడలో. అమ్మ కనకదుర్గ. గృహిణి. నాన్న సత్యనారాయణ. ఉపాధ్యాయుడు. మా ఊరి పక్కనే ఉన్న కురుమద్దాలి ఆశ్రమంలో ప్రవచనాలు చెప్పేవారాయన. ప్రవచనాలు చెబితే వచ్చే డబ్బును ఆయన ఆశ్రమానికే ఇచ్చేసేవారు. మాకున్న అర ఎకరా పొలాన్ని ఆయన ఆశ్రమానికే రాసిచ్చేశారు. కుటుంబానికేదైనా ఆపదొస్తే ఆ దేవుడే గట్టెక్కిస్తాడని నమ్మే మనస్తత్వం ఆయనది. శ్రీరామనవమి రోజున పామర్రు దగ్గర కాలువలో స్నానానికెళితే... చెప్పా పెట్టకుండా కాలువ లాకులెత్తేయడంతో వరదలో కొట్టుకుపోయారాయన.

నాన్న దూరమయ్యేప్పటికి నాకు నాలుగేళ్లు. అప్పటికి ఆర్థికంగా చితికిపోయిన కుటుంబం మాది. మేం మొత్తం పదకొండు మంది సంతానం. అయిదుగురు అన్నలు, అయిదుగురు అక్కలు. నేనే ఆఖరివాణ్ని. నాన్న పోయాక, మాకన్నీ మా అమ్మే అయ్యింది. మా చదువుల కోసం ఆవిడ పడని కష్టం లేదు. చివరికి పరీక్ష ఫీజుకని తన చేతికున్న ఒక్క గాజునూ అమ్మేసింది. నేను చిన్నవాణ్ని కావడం వల్ల ఎక్కువకాలం ఆమె పడ్డ కష్టాల్ని దగ్గర్నుండి చూశాను. మేం బాగుపడాలని తన సర్వస్వాన్నీ త్యాగం చేసింది. అప్పుడే అనుకున్నాను, నేను వృద్ధిలోకి వచ్చాక అమ్మ కోల్పోయినవన్నీ తిరిగి సమకూర్చాలని.

నేను అమెరికా వెళ్లాక వచ్చిన తొలి జీతంతో ఇండియా వచ్చి అమ్మ కోల్పోయినవన్నీ కొనిపెట్టాను. ఆ సమయంలో ఆమె ఆనందానికి అవధుల్లేవు. అమ్మ త్యాగానికి తిరిగి ఎంతో కొంత ప్రతిఫలం చెల్లించుకోవడం కంటే జీవితానికి కావలసిందేముంటుంది.

## బసవతారకం... ఓ మేలి మలుపు

నందమూరి తారక రామారావు సతీమణి బసవతారకం క్యాన్సర్ చికిత్స కోసం అమెరికాలో నా దగ్గరకు వచ్చారు. ఆవిడకు చికిత్స పూర్తయ్యాక... "తెలుగు నాట క్యాన్సర్ ఆస్పత్రి ప్రారంభించవచ్చు కదా" అని అడిగారు. 'కచ్చితంగా ప్రారంభిస్తాను" అని వాగ్దానం చేశాను. ఆ తర్వాత ఎన్టీఆర్ భూమి కేటాయించారు. 1988 జూన్‌లో శంకుస్థాపన చేశాం. ఇక్కడ ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి స్థాపించడం వెనుక రెండు ఉద్దేశాలున్నాయి. ఒకటి బసవతారకం గారి కోరిక తీర్చడం. రెండోది... అప్పటికి ఇండియాలో మరీ ప్రాథమిక దశలో కునారిల్లుతున్న క్యాన్సర్ చికిత్సలను విప్లవాత్మకంగా మార్చివేయడం. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఉండాలని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆ హాస్పిటల్ పెట్టాం. పదేళ్లలో బసవతారకం ఆసుపత్రి ఇండియాలోని పది ఉత్తమ క్యాన్సర్ ఆసుపత్రుల్లో ఒకటిగా నిలిచింది. అతి తక్కువ సమయంలో టాటా మెమోరియల్, అడయార్ ఆసుపత్రుల స్థాయిని అందుకుంది. ప్రస్తుతం బసవతారకం ఆస్పత్రి ఇండియాలో టాప్ టెన్‌లో ఉంది.

**అమరావతిలో మరో క్యాన్సర్ ఆసుపత్రికి శంకుస్థాపన చేశాం. ఆరేళ్లలో దాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చాను.**

## అది నా జీవితాన్ని మలుపు తిప్పింది

1974లో ఉస్మానియాలో ఎండీ చేస్తున్న రోజులవి. ఆ సమయంలో అమెరికా నుండి ఓ వైద్యుల బృందం వచ్చింది. అప్పటికి రేడియేషన్ ఆంకాలజీలో నేను చేస్తున్న పరిశోధన చూసి వాళ్లు ఆశ్చర్యపోయారు. ఆ బృందంలోని ఓ వ్యక్తి నాకో విజిటింగ్ కార్డు ఇచ్చారు. ఎప్పుడైనా అమెరికా వస్తే కలవమన్నారు. ఆ కార్డు ఇచ్చిన వ్యక్తి ఎవరంటే... ప్రపంచంలోనే అతి పెద్ద క్యాన్సర్ హాస్పిటల్‌గా పేరొందిన "స్లోన్ కేటరింగ్ మెమోరియల్ క్యాన్సర్ సెంటర్" ఛైర్మన్. నా పోస్ట్ గ్రాడ్యుయేషన్ అయ్యాక అమెరికా వెళ్లాను.

రకరకాల ఆసుపత్రులు తిరిగాను. ఎవరూ ఉద్యోగమివ్వలేదు. చివరికి విజిటింగ్ కార్డు పట్టుకుని స్లోన్ కేటరింగ్ మెమోరియల్ క్యాన్సర్ సెంటర్‌కి కెళ్లాను. నేను వెళ్లేసరికి ఫెలోషిప్స్‌కు ఎంపికలు అయిపోయాయి. ఎవరైనా చేరకపోతే నాకు అవకాశమిస్తామని చెప్పారు. అదృష్టవశాత్తు ఒకరు చేరకపోవడంతో నేను ఆ ప్రతిష్ఠాత్మక ఆస్పత్రిలో ప్రవేశించాను. అక్కడి నుంచి వెనుదిరిగి చూసింది లేదు. పదేళ్లలో ఫెలోషిప్ దగ్గర మొదలుపెట్టి అదే ఆస్పత్రిలో ఛైర్మన్ హోదా దాకా చకచకా అన్ని మెట్లూ ఎక్కేశాను.

ఆ తర్వాత న్యూయార్క్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మక "కార్నెల్ యూనివర్సిటీ" ఛైర్మన్‌గా పదోన్నతిపై వెళ్లాను. అక్కడ 300 మంది ప్రముఖ డాక్టర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమం చేపట్టాను. లెక్కలేనన్ని పరిశోధనలు చేశాను. ప్రపంచానికి నేనేంటో నిరూపించాను. అమెరికాలో వివక్ష ఉండదు. నైపుణ్యం ఉంటే ఏ స్థాయికైనా వెళ్లొచ్చు.

## అలా యంత్ర రూపకల్పన

హైదరాబాద్ ఉస్మానియాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ అయ్యాక హౌస్ సర్జన్‌గా ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రికి వెళ్లాను. అక్కడ రేడియేషన్ చికిత్స చేసే విధానం అత్యంత విచిత్రంగా, భయంకరంగా ఉండేది. ఒకేసారి ఒకే గదిలో పదిమందికి




చికిత్స చేస్తుండేవారు. ముప్పై అడుగుల దూరం దాకా రేడియేషన్ ప్రభావం ఉంటుంది. నిత్యం దీనికి గురైతే కొన్నాళ్లకే మరణించడం ఖాయం. రేడియేషన్ చికిత్స బాధ్యత నాకు అప్పగిస్తే చేయను అని తెగేసి చెప్పేశా. ఆ రోజే నిర్ణయించుకున్నా. అలాంటి ఆటవిక రేడియేషన్ చికిత్సా విధానానికి తెరదించాలని. నిజానికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ చికిత్సా పద్ధతి అలాగే ఉండేది. పేషెంటుకు, నర్సుకు, డాక్టరుకు రేడియేషన్ రేడియో ధార్మిక కిరణాల ప్రభావం ఉండకుండా... స్లోన్ మెమోరియల్ హాస్పిటల్‌లో పరిశోధన చేసి 1979లో ఒక కంప్యూటరైజ్డ్ మెషిన్ కనిపెట్టాను. దీని వాడకానికి సంబంధించి నియమ నిబంధనలన్నీ నేనే రాశా. ఆ తర్వాత అమెరికాలోని ప్రతి హాస్పిటల్లోనూ ఈ పద్ధతి వచ్చింది. ప్రపంచానికంతా విస్తరించింది. వందశాతం సురక్షితం. క్యాన్సర్ నయమయ్యే శాతమూ గణనీయంగా పెరిగింది. అన్ని క్యాన్సర్ల చికిత్సలోనూ ఈ మెషిన్ వాడుతున్నారిప్పుడు.

## సంక్లిష్ట క్యాన్సర్ కేసుల్ని నయం చేస్తుంటా

ప్రపంచంలో విఖ్యాత వైద్యులందరూ మా వల్ల కాదని చేతులెత్తేసిన అతి క్లిష్టమైన క్యాన్సర్లను నయం చేయడంలోనే నాకు మజా ఉంటుంది. ఇజ్రాయెల్ నుండి ఓ మహిళా నేత దేశవిదేశాలు తిరిగి చాలా ముదిరిపోయిన క్యాన్సర్‌తో నా దగ్గరకొస్తే, ఆవిడకు నయం చేశాను. ఇప్పటికీ భేషుగ్గా జీవించి ఉన్నారామె. ఆ ఇజ్రాయెల్ మహిళది అతి పెద్ద కుటుంబం. వాళ్లింట్లో ఏ ఫంక్షన్ జరిగినా, ఓ వందమంది దాకా కుటుంబ సభ్యులంతా హాజరవుతారు. నన్ను అదే పనిగా ఇజ్రాయెల్ పిలిపించి, ఓ సింహాసనం వేసి, దానిపై కూర్చోపెట్టి..."డాక్టర్ నోరీ వల్లే నేను బతికున్నా." అని గర్వంగా చెబుతారామె. నాకు విజిటింగ్ కార్డు ఇచ్చి, నన్ను అమెరికాలో అత్యున్నత డాక్టర్లలో ఒకరిగా తీర్చిదిద్దిన స్లోన్ మెమోరియల్ క్యాన్సర్ సెంటర్ వ్యవస్థాపకుడికి చర్మ క్యాన్సర్ వచ్చింది. నన్ను వృద్ధిలోకి తెచ్చిన మనిషికే చికిత్స చేసి నయం చేయగలిగే అవకాశం లభించింది. ఇలాంటి సంఘటనలు గర్వంగా ఉంటాయి. నేనెప్పుడూ డబ్బు కోసం ప్రాక్టీస్ చేయలేదు. చేసుంటే బోల్డంత సంపాదించుండేవాణ్ణి.

క్యాన్సర్ బాధితుల కోసం కొత్త చికిత్సలు ఆవిష్కరించాలన్న కుతూహలం ఒక్కటే తప్ప, డబ్బు పట్ల ఎప్పుడూ పెద్దగా ఆసక్తి లేదు. వైద్యుడిగా ఓ అద్భుతం చేసి రోగిని బతికిస్తే వచ్చినప్పుడు లభించే సంతృప్తి అనేది అన్నింటికంటే అత్యున్నతమైనది. అలాంటి సంతృప్తి డబ్బు వల్ల రాదు.

## వీఐపీలు అందరూ నా దగ్గరికే వస్తారు

క్యాన్సర్ చికిత్స కోసం టాలీవుడ్, బాలీవుడ్ నటులు, రాజకీయనేతలు, అధికారులు ఇలా అందరు వీఐపీలు నా దగ్గరకే వస్తారు. 1978లో అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తే, కొత్త విధానంతో చికిత్స చేశా. అనంతరం ఆయన 18 ఏళ్లు హాయిగా జీవించారు. ఆ తర్వాత నేను ఇండియా వచ్చినప్పుడల్లా నన్ను బెంగళూరులో తన ఇంటికి పిలిపించుకుని చాలా గౌరవంగా చూసుకునేవారు. యశ్ చోప్రా భార్యకు మెదడు క్యాన్సర్ మూలంగా పక్షవాతం వచ్చింది. లండన్‌లో లాభం లేదని నా దగ్గరకొచ్చారు. చికిత్స చేశాను. మూడు వారాల్లో పక్షవాతం నుండి తేరుకుని, చక్రాల కుర్చీలో వచ్చినావిడ నడుచుకుంటూ వెళ్లిపోయారు. అప్పుడు యశ్ చోప్రా డాలర్ల కట్టలు నా టేబుల్ మీద ఉంచి ఎంతైనా తీసుకోమన్నారు. మాది సేవా ఆసుపత్రి అని చెప్పాన్నేను.

నటి శ్రీదేవి అమ్మగారికి పొరపాటు ఆపరేషన్ జరిగి, నా దగ్గరకు తీసుకొస్తే చికిత్స చేశాను. ఆ తర్వాత ముంబయి వచ్చినప్పుడల్లా శ్రీదేవి ఇంట్లోనే భోజనం చేసేదాకా వదిలేవాళ్లు కాదు. అక్కినేని నాగేశ్వరరావు క్యాన్సర్ ముదిరాక నా దగ్గరికొచ్చారు. నేనే చికిత్స చేశా. ఇలాంటి ఉదంతాలకు లెక్కే లేదు.

## పరిశోధనలో ఉన్నా

నా భార్య సుభద్ర డాక్టరే. మా అబ్బాయి సతీష్.. లా చేసి పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయ్యాడు. అమ్మాయి ప్రియ, ఇన్‌ఫెక్టివ్ డిసీజ్‌లో డాక్టర్. కుటుంబ సభ్యులందరూ సేవా మార్గంలోనే ఉన్నారు. అదొక సంతృప్తి.

ప్రస్తుతం నేను క్యాన్సర్ పరిశోధనల్లోనే ఉన్నాను. క్యాన్సర్లో ప్రధానం ముందస్తు పరీక్షలు(స్క్రీనింగ్). మొబైల్ స్క్రీనింగ్ విధానాన్ని పరిపుష్టం చేయడానికి కృషి చేస్తున్నాను. క్యాన్సర్ రాకుండా ఏం చేయొచ్చు- అనే విషయమై తెలుగువాళ్లకోసం ఓ బుక్ రాస్తున్నా. ఇన్నేళ్ల నా క్యాన్సర్ వైద్య ప్రస్థానంలో నేను చూడని ఫెలోషిప్పులు, అవార్డులు, రివార్డులు, గౌరవాలు లేవు.

## అమెరికాలో రెండు పెద్ద దేవాలయాలు కట్టాను

ఈ విశ్వాన్ని ఏదో శక్తి నడుపుతుందని నమ్ముతాన్నేను. షిర్డీ సాయిబాబా భక్తుణ్ని. అందుకే అమెరికా వెళ్లి వృద్ధిలోకి వచ్చాక న్యూయార్కులో ఒకటి, న్యూజెర్సీలో ఒకటి.. షిర్డీ సాయిబాబా గుళ్లు కట్టించాను. చాలా పెద్ద దేవాలయాలవి. ఎందరెందరో ఏవేవో కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం భగవంతుడి దగ్గరకు వెళ్లి చెప్పుకొనే వెసులుబాటు కల్పించాననే తృప్తి లభించింది. అదొక ఆధ్యాత్మిక సంతృప్తి !!!!!!

# “ఎ ఆవ్ రా బావా “??



ఒకసారి శ్రీకృష్ణ దేవరాయలు తన ఆస్థాన కవులందరికీ ఒక పరీక్ష పెట్టాడు.

“మీరు ఐదు అక్షరాల పదం ఒకటి రూపొందించాలి. ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క భాషలో వుండాలి. ఆ ఒక్కొక్క అక్షరానికి ఆ భాషలో ఏమి అర్థమో మిగిలిన నాలుగు భాషల్లో కూడా అదే అర్థం వుండాలి. అంతేకాక ఆ ఐదక్షరాల పదంకూడా అర్థవంతంగా వుండాలి. దీనికి సమాధానం రేపు సభాముఖంగా నాకు చెప్పండి.”

కవులలో కలకలం బయలుదేరింది.

విచిత్రమైన సమస్య అనుకుని ఎవరింటికి వారు బయల్దేరి వెళ్లారు.

మన తెనాలి రామకృష్ణకు నిద్రపట్టడం లేదు. తన బావమరిది ఇంటికెళ్ళి అక్కడ పశువుల పాకలో మంచం వేసుకుని దీర్ఘాలోచనలో మునిగిపోయాడు. అర్థరాత్రి అయినది. ఆ సమయానికి పశువులశాలలో ఒక ఆవు దూడను ప్రసవించి నది. వెంటనే రామకృష్ణుడు “బావా! బావా! ఆవు ఈనింది” అని కేకలు వేశాడు. నిద్రమత్తులో నున్న బావమరిది ఆ మాటలు విని “ఏ ఆవ్ రా బా వా” అని అడిగాడు. రామకృష్ణకు వెంటనే ఏదో స్ఫురించింది. ఎగిరి గంతేసాడు.

మరునాడు మహారాజు సభ తీర్చాడు.

“అందరూ సిద్ధంగా వున్నారా” రాయలవారి మాట విన్న కవులు ఏమీ మాట్లాడలేదు. కాని రామకృష్ణుడు మాత్రం లేచి “నేను సిద్ధమే” అన్నాడు.

మహారాజు : ఏదీ ఆ పదం చెప్పు!

రామకృష్ణుడు: “ ఎ ఆవ్ రా బా వా “

‘ఏ’ అనగా మరాఠీలో ‘రా’ అని అర్థము.

‘ఆవ్ ‘ అనగా హిందీలో ‘ రా’ అని అర్థము.

‘రా’ అనగా తెలుగులో ‘రా’ అనే కదా అర్థము!

‘బా’ అనగా కన్నడ భాషలో ‘రా’ అని అర్థము.

‘ వా’ అనగా తమిళంలో ‘రా’ అని అర్థము.

ఈ అయిదు అక్షరాలూ అయిదు భాషలకు చెందినవి. ఈ అయిదు అక్షరములు కలిసిన పదం “ ఏ ఆవ్ రా బా వా” ఇదికూడా అర్థవంతమైన పదమే!

తెనాలి రామకృష్ణుడి వివరణతో మహారాజుకు మహదానందం కలిగింది. రామకృష్ణునికి భూరి బహుమానాలు లభించాయని వేరే చెప్పాలా!

# శ్రీనాథుడు చాటువు

చాటువు అనగానే వెంటనే మనకు స్ఫురించే పేరు శ్రీనాథుడు. ఆయన మహాకవి, సరసుడు. కాబట్టే తను చూసిన అనేక దృశ్యాలను చాటువుల్లో నిక్షిప్తం చేసాడు. వాటిలో వున్న చమత్కారం పాఠకులను తాదాత్మ్యం చెందించి చాటువులకు చిరస్థాయినీ, చిరకీర్తినీ కలిగించింది. కారెంపూడి (గుంటూరు జిల్లా)లో విడిది చేసినప్పుడు కారెంపూడి పట్టణమును కాశీతో పోల్చి చెప్పిన పద్యము.

**వీరులు దివ్యలింగములు విష్ణువు చెన్నుడు కల్లిపోతురా**
**జారయ కాలబైరవుడు అంకమ శక్తి యె అన్నపూర్ణయున్**
**గేరెడి గంగధార మడుగే మణికర్ణిక గా జెలంగు నీ**
**కారెమపూడి పట్టణము కాశిగదా! పలనాటివారికిన్**

కాశీలో ప్రధాన దైవం విశ్వనాథుడు. శివుడు లింగాకారములో వుంటాడు. యిక్కడ శ్రీనాథుడు వర్ణిస్తున్నది పల్నాటి యుద్ధం జరిగిన కారెంపూడి పట్టణాన్ని. ఆ యుద్ధం లో మరణించిన వీరుల స్మృతి చిహ్నాలుగా యిక్కడ వీరకల్లులు (లింగాకారములో వున్నరాళ్ళు) వుంటాయి. వీటినే దివ్య లింగాలు అంటున్నాడు. కారెంపూడిలో బ్రహ్మనాయుడు నిర్మించినట్లు చెప్పే చెన్నకేశస్వామి గుడి వున్నది. ఈ చేన్నుడే విష్ణువట. పల్నాటి యుద్ధము లో ఉపయోగించిన ఆయుధాలు ఈ ఊళ్లోనే ‘వీరులగుడి’ లోనే వున్నాయి. జానపద వీరుడు పోతురాజును కాశీ క్షేత్ర పాలకుడైన కాలభైరవుడితో పోలుస్తున్నాడు. ఇక గ్రామదేవత అంకాలమ్మయే అన్నపూర్ణ అనుకోమంటున్నాడు, ఇక్కడున్న గంగధార మడుగును మణికర్ణికగా భావించి కారెంపూడి పట్టణాన్ని పల్నాటివాసులు కాశీ నగరంగా భావిస్తారని చమత్కరించాడు. కవిసార్వభౌముడు మణికర్ణిక ఘట్టం కాశీలో మరణించిన వారి అంతిమ సంస్కారాలకు ప్రసిద్ధి. కారెంపూడిలో ఇనుపయుగపు (Iron age) సమాధులు వున్నాయి.

**మనకు ద్వాదశ జ్యోతిర్లింగాలు తెలుసు.12 రాశులు కూడా తెలుసు. కానీ మన రాశికి సరిపడిన జ్యోతిర్లింగమేదో తెలుసా?**

| | | | | |
|---|---|---|---|---|
| మేషం | - | రామేశ్వరం | - | తమిళనాడు |
| వృషభం | - | సోమనాథ్ | - | గుజరాత్ |
| మిథునం | - | నాగేశ్వరం | - | గుజరాత్ |
| కర్కాటకం | - | ఓంకారేశ్వరం | - | మధ్యప్రదేశ్ |
| సింహం | - | వైద్యనాథ్ | - | జార్ఖండ్ |
| కన్య | - | శ్రీశైలం | - | ఆంధ్ర ప్రదేశ్ |
| తుల | - | మహాళేశ్వరం | - | మధ్యప్రదేశ్ |
| వృశ్చికం | - | ఘృష్ణేశ్వరం | - | మహారాష్ట్ర |
| ధనుస్సు | - | విశ్వేశ్వరం | - | కాశి |
| మకరం | - | భీమశంకరం | - | మహారాష్ట్ర |
| కుంభం | - | కేదారేశ్వరం | - | ఉత్తరాఖండ్ |
| మీనం | - | త్రయంబకేశ్వరం | - | మహారాష్ట్ర |

*Compliments from*
**Sri Krishna Bhat**
When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

లోకమాన్య బాల గంగాధర్ తిలక్ జయంతి

# స్వరాజ్యం నా జన్మహక్కు - తిలక్ జాతీయ హిందూవాదం - తిలక్‌కు వేదమే!



స్వరాజ్యం నా జన్మహక్కు – దాన్ని సాధించి తీరుతాను అని శపథం పూని, ఆ లక్ష్యాన్ని సాధించుకునే దిశలో ముందుకు సాగిన మహనీయుల్లో, బాల గంగాధర్ తిలక్‌ని ప్రప్రథమంగా స్మరించి తీరాలి. ఈయన లోకమాన్య తిలక్‌గా కూడా ప్రసిద్ధి చెందారు. భారతీయ జాతీయవాది, సామాజిక వాది, స్వాతంత్ర్య సమరయోధులు అయిన తిలక్ భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రజాదరణ పొందిన మొట్టమొదటి అధినేతల్లో ఒకరు అని చెప్పాలి. అందుకే ఆయన్ని ఆ రోజుల్లో భారత దేశపు ఆందోళన స్థితిని ప్రకటించిన వర్గానికి పితామహుడని, సంపూర్ణ స్వరాజ్యోద్యమానికి ప్రప్రథమ నాయకుడనీ చెప్పి తీరాలి. అంతే కాకుండా హిందూ జాతీయ వాదానికి కూడ విత్తనాల్ని నాటిన అధినేత అనే చెప్పాలి. తిలక్ భారతదేశ చరిత్రావగాహనలో నిష్ణాతుడు, సంస్కృత పండితుడు, గణిత, ఖగోళశాస్త్రాల్లోను, హిందూత్వంలోనూ, ఘటికుడు. ఆధునికి భారతీయ విద్యావిధానానికి ఆద్యుడు మహారాష్ట్రలోని రత్నగిరి దగ్గరగానున్న 'ఛిఖలీ' గ్రామంలో 1856, జూలై 23న మధ్యతరగతి 'చిత్పవన్ సంప్రదాయ బ్రాహ్మణ మరాఠీ కుటుంబంలో జన్మించారు. బాల్యం నుంచి తిలక్ ది వేదాంతధోరణే. భారతదేశంలో, ఆధునిక భావాలతో కాలేజీ విద్యను అభ్యసించిన మొదటి తరం యువక వర్గపు ప్రతినిధిగా తిలక్‌ను భావించాలి. పట్టభద్ర చదువు తర్వాత, పూణేలోని ప్రైవేట్ పాఠశాలలోను, తర్వాత ఫెర్గూసన్ కాలేజీలో లెఖ్ఖల మాష్టారు ఉద్యోగం చేయడం, తర్వాత పత్రికా విలేఖరిగా ఉద్యోగం చేశాడు. ఆ రోజుల్లో పాశ్చాత్య విద్యావిధానం భారతీయ సంస్కృతికి, విద్యార్థులకు అవమానకరంగాను, అగౌరవంగాను, ఉన్నందున బాహాటంగా నిరసన ప్రకటించిన ధైర్యశాలి. అంతేకాక, భారతీయ యువతకు విద్యలో విలువలను పెంచే ఉద్దేశ్యంతో డక్కన్ విద్యా సంస్థను స్థాపించాడు. సంపూర్ణ స్వరాజ్యం కోసం రాజకీయ పోరాటానికి నాంది మరాఠీ భాషలో దినపత్రిక కేసరి (సింహం) స్థాపించడం, స్వల్పకాలంలో బహుళాదరణ చెందడం జరిగింది. వాక్కు స్వాతంత్ర్యంపై గల అణచివేత విధానంపై నిరసన వ్యక్తం చేయడం, ప్రత్యేకంగా 1905లో బెంగాలీ విభజన ద్వారా తగ్గుతున్న భారతీయతకు, ప్రజకు, సంస్కృతిపట్ల చూపుతున్న నిర్లక్ష్యవైఖరిపై యుద్ధాన్ని ప్రకటిస్తూ, భారతానికి స్వరాజ్యాన్ని అందించాలని బ్రిటిషు ప్రభుత్వాన్ని నిలదీశాడు. హిందూత్వంపై తిలక్ స్వతంత్ర స్వరాజ్య సాధన కోసం జరిపిన ఆలోచనా విధానాలపై అసమ్మతీయతను ప్రకటించాడు. 1891లో ఆడపిల్లల పెళ్ళి వయసుని 10 నుండి 12కు పెంచడంపై విదేశీ విధానాన్ని అమలు చేయడం పట్ల, కాంగ్రెసు తదితర ఉదారవర్గం సమర్థించడం, దీనికి భారతీయ సంస్కృతిలో కల్పించుకోవడం, వ్యక్తం చేసిన నిరసనతో, తిలక్‌ను ఒక వితండ హిందూవాదిగా గుర్తించడం జరిగింది. ఏమైనా, 1857 సిపాయిల కలహం తర్వాత, భారతదేశం పట్ల బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించిన మొదటి విప్లవాత్మక మార్పు అని మాత్రం చెపా&పలి. హిందూమత సంస్కృతిలో జోక్యం చేసుకున్నట్లు తిలక్ భావించడం జరిగింది. బాంబేలో ప్లేగు వ్యాధి తెచ్చిన ముప్పు బొంబాయిలో తాండవించిన ప్లేగు వ్యాధి, పూనాకు పాకుతుందని ఆందోళనతో ప్రభుత్వం తీసుకున్న నివారణ ప్రయత్నాలు శృతిమించడం– వ్యాధి సోకని ప్రాంతాల్లోని కుటుంబాల్ని చెదరకొట్టడం, అనవసరంగా ఆవాసాల్ని మార్చడం, తరలింపుల్లో ప్రజల ఆస్తుల్ని దోచుకోవడం పట్ల పెరిగిన నిర్లిప్తత, పట్టించుకోని ప్రభుత్వ పరిపాలనపై దుమారాన్ని ప్రకటిస్తూ, కేసరి పత్రికలో వివాదాస్పదమైన వ్యాసాల్ని ప్రచురించటం, శత్రువుని సంహరించడంలో భగవద్గీతలోని భావాల్ని ఉదాహరించడం ద్వారా, ఎవరినీ తప్పుపట్టకూడదని చెప్పడం, ఆ మర్నాడు 27 జూన్‌న పూనా సహాయక కలెక్టర్, బృందాన్ని సంహరించడం జరిగింది. ఈ ఘటనకు, తిలక్ ప్రచారం ఉసికొల్పిందన్న నేరానికి 18 నెల్ల జైలు శిక్షను అనుభవించాడు. విడుదల తర్వాత జాతీయ నాయకుడిగా తిలక్‌కు కొత్తగా గుర్తింపు, 'స్వరాజ్యం నా జన్మహక్కు– దాన్ని సాధించి తీరుతాను' అన్న నినాదం ఈ సందర్భంగా అవతరించింది. ఈ నినాదమే, తిలక్‌పేరుతోపాటు, అవిభాజ్యంగా వస్తూనే వుంది. గోఖలేతో వాదోపవాదం మరింతగా ఆధునిక భావాలున్న గోపాలకృష్ణ గోఖలేతో తిలక్‌కు విబేధాలు రావడం, దీనికి ఆనాటి జాతీయ నాయకులు బిపిన్‌చంద్రపాల్ (బెంగాల్), లాలా లజపతిరాయ్ (పంజాబ్)ల నుంచి సమర్థన రావడంతో, ఈ త్రివేణిభావ కూటమిని 'లాల్–బాల్–పాళ్' అని పిలిచెడివారు. 1907 సూరత్ కాంగ్రెసు సమావేశం, గరందళ్ (విప్లవకారులు– త్రివేణికూటమి), నరం దళ్ (ఆధునికకారులుగా) విడిపోవడం జరిగింది. ఈ విభజనకు తిలక్, గోఖలేలు, ఆందోళనతో, జాతీయోద్యమానికి విఘాతమని భావించారు. కాని, ఫిరోజ్‌షా మెహతా సన్నిహితుడైన హెచ్.ఎ. వైద్య, ఈ కూటమి కాంగ్రెస్ శరీరంలో ఒక అంగవిహీనమని, దీనికి శస్త్రచికిత్స శరణ్యమని చెప్పాడు. 1908 ఏప్రిల్ 30న జరిగిన ముజఫరుపూర్‌లో జిల్లా జడ్జిపై బాంబుని యిద్దరు బెంగాలీ యువకులు విసరడం, ప్రమాదవశాత్తూ, మహిళా



ప్రయాణికులు మరణించడం, పోలీసుల సోదాలపై కలకత్తాలో వినాశ సామగ్రి దొరకడం జరగ్గా, ఈ పూర్తి కథనాన్ని తిలక్ తన కేసరి పత్రికలో సమర్థించడం, సంపూర్ణ స్వరాజ్యాన్ని కోరడంపై, ప్రభుత్వం తిరిగి తిలక్‌ను కస్టడీలోకి తీసుకుంది. అప్పటి యువనాయకుడు మహమ్మదు అలీ జిన్నాని ప్రాతినిధ్యం వహించాలని తిలక్ కోరాడు. కాని, బ్రిటిష్ ప్రభుత్వం తిలక్‌కు బర్మాలో ఆరేళ్ళు, 1914 వరకు జైల్లో పెట్టింది. జైలునుంచి విడుదల తర్వాత, తిలక్ 1916లో తిరిగి కాంగ్రెసులో జాతీయవాదులతో చేరడం, అఖిలభారత హోంరూల్ ఉద్యమంలో 1918 వరకూ అనిబిసెంట్, జిన్నాలకు సహాయం చేశాడు. సర్వమత, జాతులకి స్వరాజ్యంలో సమభాగస్వామ్యం మరాఠా రాజకీయ సిద్ధాంత ప్రచారక ప్రవక్తగా ప్రారంభం కావించిన తిలక్, విభజన తదుపరి బెంగాల్ జాతీయ నాయకుల సాన్నిహిత్యంతో, ప్రముఖ జాతీయనాయకుడిగా ఉన్నత శిఖరాల్ని అధిరోహించాడు. మరాఠా రాజకీయ పాలన తరహాలో భారతీయ స్వరాజ్యపరిపాలన కొనసాగుతుందా అన్న ప్రశ్నకి 16-17 శతాబ్దాల కాలంలో నడిచినా, తర్వాత మరాఠా తరమా 20.శ.లో సరితూగదని, నిజమైన ఫెడరల్ వ్యవస్థతో సంపూర్ణ భారత స్వరాజ్య పరిపాలనలో, అన్ని మతాలకి, వర్గాలకి సమ ప్రాధాన్యత, భాగస్వామ్యం వహిస్తాయని, ఇటువంటి కూటమే భారతదేశాన్ని స్వరాజ్యంతో పరిరక్షించడం జరుగుతుందని తిలక్ నిస్సందేహంగా వివరించాడు. కర్మయోగ సహిత జ్ఞానయోగంపై సమర్థన ప్రాథమికంగా తిలక్ అద్వైత సిద్ధాంతవాది అయినా, కేవలం జ్ఞానమే మానవునికి విముక్తినిస్తుంది అన్న ప్రాచీనాద్వైతవాదాన్ని త్రోసిరాజని, కర్మయోగ సిద్ధాంతంతో కూడిన జ్ఞానయోగం ఫలితాల్నిస్తుందని, రెండు ఉభయతారకంగా ఆచరణకు రావాలని వక్కాణించాడు. తిలక్ ప్రతిపాదించిన సాంఘిక సంస్కరణల్లో, ముఖ్యంగా- వివాహానికి కనీసవయసు, తాగుడుపై పూర్తి నిషేధంతోపాటు సరకు దొరకకూడదని పరిస్థితిని కల్పించాలన్న పట్టుదల, విద్యావిధానం, భారతీయ రాజకీయ ప్రస్థానంలో సూచించిన మార్పులు చాలా ప్రభావప్రేరణలు కలిగించాయి. హిందీ జాతీయ భాషగా తొలి ప్రతిపాదనలు భారత జాతీయ కాంగ్రెసులో ప్రథమ నాయకుడిగా, దేవనాగరి లిపిలో వ్రాయబడే హిందీ భాషను ఏకైక జాతీయ భాషగా ప్రతిపాదిస్తూ, మొట్టమొదటి నాయకుడు తిలక్ అని చాలామందికి తెలియని విషయం. ఈ వాదననే, తర్వాత మహాత్మాగాంధి సమర్థించాడు. అయితే, తిలక్ ఆంగ్ల భాషను మాత్రం భారతీయుల మేధస్సుల్లోంచి పూర్తిగా చెరపివేయాలన్న ప్రతిపాదనకు మాత్రం ఆచరణకు సాధ్యం కాలేదు. భారతీయ పరిపాలన, సాంఘిక జీవన విధానాల్లో, సమాచార, భావ ప్రకటన విధానాల్లో, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో, ఆంగ్లం తిరుగులేని భాషామాధ్యమంగా తనదైన స్థానాన్ని పొందుతూనే వుంది. వసుధైక కుటుంబం భావనకు ఆంగ్లభాషామాధ్యమం అనివార్యం అన్న భావన అనేక దేశాలు ప్రపంచంలో గుర్తించాయి అన్నది నగ్న సత్యం. కాని, హిందీతో సహ భారతీయ భాషల వాడుక విధానాలు మాత్రం తిలక్ ప్రతిపాదనల తర్వాత ఒక ఊపు, రూపు దిద్దుకున్నాయన్న విషయం కూడా నగ్న సత్యమే. సార్వజనిక, సామూహిక గణపతి పూజలు- తిలక్ భావవాహినీ ప్రభావమే!!! తొలుత అవిఘ్నమస్తు అని, తొండమునేక దంతమును తోరపు బొజ్జయున్ అని, శుక్లాంబరధం... ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే అంటూ హైందవేతిహాస స్ఫూర్తితో భారతీయులు వారివారి పూజామందిరాల్లో ప్రతినిత్యం సుప్రభాత వేళల్లో జరుపుకునే నిత్య ఆధ్యాత్మిక తొలి ప్రార్థనలకు, ఒక సామూహికమైన, సామాజికమై, సార్వజనికతను ప్రసాదించిన ప్రప్రథమ ప్రతిభామూర్తి, నిస్సందేహంగా, బాల గంగాధర తిలక్ మహాశయుడే. మూడు రోజుల ముచ్చట నుంచి, అయిదురోజులు, గణపతి నవరాత్రులు, మసాంతంగాను పూజోత్సవాల్సిన సామాజికంగా, సామూహికంగా, భాద్రపద శుక్ల (గణేశ) చతుర్థశిగా ప్రారంభించేవి, అనంత చతుర్దశి (ఆగస్టు/ సెప్టెంబరు నెల్లో) ఒక అనివార్య సమావేశాలకి సదవకాశాన్నిచ్చింది. ముఖ్యంగా, నాయకులకు ప్రజలతో సంభాషణలు చేసుకోవడానికి వేదికలుగా మారాయి. శుభప్రారంభంగా, గ్వాలియర్‌లో సర్దార్ ఖస్గివాలే ప్రోత్సాహంతో నిర్వహించిన పూజోత్స వాలు, సర్వోపయోగమని గ్రహించి, ఈ నూతనభావాల్ని 26 సెప్టెంబర్ 1893లో తన కేసరి పత్రికలో సవివరంగా ప్రచురించడం జరిగింది. ఈ ఫక్కీలో, విదేశీ వస్తువుల్ని, సేవల్ని, బహిష్కరించమని చేసిన ప్రకటనలకు, పిలుపులకు, స్ఫూర్తినివ్వడమే కాక, దేశీయత, దేశభక్తి, భారతీయ ప్రజల్లో నరనరాల్లో దూసుకుపోవడం అనూహ్య పరిణామం, పరిమాణం అని చెప్పాలి. పిదపకాలంలో తిలక్ గాంధీ నిర్వహించిన అహింస, పౌరసహాయ నిరాకరణ విధానాలపై, తిలక్ నుంచి విమర్శలు వచ్చేవి. ఒకానొక కాలంలో, తిలక్‌ను అతివాదకునిగా భావించబడినా, తిలక్ చర్యల్లో కొంత మెరుగుతనం కనిపించేవి. ఉభయవర్గాల మధ్య సహృద్భావ వాతావరణంలో సంభాషణలు భారత స్వరాజ్యానికి మరింత ప్రభావిత మాధ్యమాలవుతాయని తిలక్ భావించాడు. అంతేకాక, భారతీయ చరిత్ర, సంస్కృతి, హిందూతత్వం అంశాలపై తిలక్ ప్రచురించిన రచనలు మాత్రం ఒక నూతన సంప్రదాయాన్ని, సదాచారాన్ని, భారతీయుల్లో, భారతీయ నాగరికతకు, ప్రపంచంలో గర్వించదగ్గ దేశంగా భారతీయతా విధానాలకు దోహదమయ్యాయి. వీటిమూలంగానే, గాంధీకి, ఆధ్యాత్మిక, రాజకీయ గురువుగా తిలక్‌ను అనేకులు సమంజసంగానే భావించారు. అయితే, జాతిపిత మాత్రం, తన రాజకీయ గురువుగా, తిలక్ సమకాలీకుడైన, గోపాలకృష్ణ గోఖలేను ప్రకటించారు. దీనికి విరుద్ధంగా, తిలక్ 1920లో మరణించినప్పుడు, బొంబేలోని దహనవాటికలో 2 లక్షలకు పైగా ప్రజాసమూహంతో నున్న గాంధీ, తిలక్‌కు ఘననివాళిని అర్పిస్తూ, తిలక్‌ను నవభారత నిర్మాతగా గాంధి ప్రకటించడం గమనించదగ్గ విషయం. బాలాగంగాధర్ తిలక్‌ని మాత్రం నేటికీ నవభారత నిర్మాతగానే కాకుండా, హిందూ జాతీయత నాయకునిగా భారతావని పరిగణిస్తూనే వుంది అన్నది సత్యం. హిందూ రాజకీయవాదపు అంశంగా, భారతీయ విప్లవ సంస్కర్తగా వినాయక్ దామోదర్ సావార్కర్‌కు ఏకైక ఆదర్శమూర్తిగా తిలక్‌ని మాత్రం చెప్పుకోవాలి. తిలక్ మరపురాని సాహిత్యం బాల గంగాధరుని ప్రతిభాతిలకానికి నిదర్శనంగా, 1903లో ‘ఆర్కిటిక్ హోం యిన్ ది వేదాశ్’ అన్న ఆంగ్ల భాషారచనను ఆలోచనాత్మకంగా వ్రాయడం, ఆర్కిటిక్స్‌లో వేదాల్నే రచించినట్లుగాను, ఆర్యులు దక్షిణానికి తర్వాత కాలంలో తీసుకువచ్చారని ఆయన వాదంగా తిలక్ చెప్పడం కూడా జరిగింది. ప్రముఖంగా, కర్మయోగంపై విశ్లేషణగా, భగవద్గీతను గీతా రహస్యంగా, వేదోపనిషత్తులసారంగా వ్రాయడం, ఆ బృహద్గ్రంథం నేటికీ హిందువులకు నిత్యపారాయణ గ్రంథంగా ఆదరణీయంగానే భావించబడుతోంది. తిలక్ యితర రచనలను చెప్పాలంటే, హిందూ జీవనం- నైతికత- మత పరంపర, వేదసంహిత- వేదాంగజ్యోతిషాలు, యం.డి. విద్వాన్స్ సంపాదకీయంలో లోకమాన్య తిలక్ లేఖలు, రవీంద్రకుమార్ సంపాదకీయంలో గంగాధరుని పత్రరచనలు, తిలక్‌పై వచ్చిన ఆరోపణల సారాంశ రచనలు ప్రముఖ ప్రభావాల్ని, ఉత్తేజితకరమైన ఆలోచనా విధానాల్ని రేకెత్తించాయన్నది నిజం. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ఆగస్టు1, 1920న తన అంతిమ శ్వాసను విడిచారు. బాలగంగాధరుడి పాత్ర, ప్రభావం, ప్రేరణ, భారతీయతకు పునాది, హిందూవాదానికి వేదసంహితసమానమని నిర్ద్వంద్వంగా భావించవచ్చు అన్న భావన, సత్యం, శివరం, సుందరం, పవిత్రభావనలు అన్ని దిశల నుంచి అవతరించాలన్నది తిలక్ విషయంలో ఋజువర్తనమయింది. లోకమాన్య బాలగంగాధర తిలక్ మహనీయుడి జయంతి సందర్భంగా సహస్ర నమోవాకాలని సమర్పిస్తోంది.

- వల్లూరి పవన్‌కుమార్




# చెన్నై వాసులకు చాగంటి వారందించిన 'లక్ష్మీ కటాక్షం'



కార్యక్రమం ప్రారంభం రోజున ఇటీవల శ్రీచాగంటి కోటేశ్వరరావుగారి షష్టిపూర్తి మహోత్సవం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనను తిరుమల తిరుపతి దేవస్థానం వారి వేదపండితులచే వేద ఆశీర్వచనం జరిపించి స్వామివారి వస్త్రాలు, పూలమాల, ప్రసాదం శ్రీచాగంటి దంపతులకు అందజేశారు.

మనం మన ఇళ్ళలో కొత్త క్యాలండరు వచ్చిన వెంటనే ఏ నెల ఏ పండగ వస్తోందో అనుకుంటూ ఉత్సాహం చూస్తూ వుంటాం. అలా చెన్నై వాసులు అతి ముఖ్యంగా ఎదురు చూసే ముచ్చటైన మూడు రోజులు చాగంటివారి ప్రవచనాల కోసమే. అదెక్కడి నుండి వస్తారోకాని, ఆ మూడు రోజులు కుచలాంబాళ్ కళ్యాణ మండపంలో రెండు హాలులు నిండిపోతాయి. అంతే కాదండోయ్ క్రింద నేలమీద కూర్చుని ప్రవచనాన్ని వింటూ వుంటారు. క్రిక్కిరిసిన జనం వున్నా సూది క్రిందపడితే వినబడేంత నిశ్శబ్దం హాలులో వుంటుంది. సంవత్సరంలో మూడురోజులు జరిగే ఈ కార్యక్రమం గత తొమ్మిదేళ్ళుగా భారతీయతా వాహిని నిర్వాహకులు శ్రీకృష్ణారావు గారు, అజంతా శంకరరావుగారు వారి పర్యవేక్షణ ఏర్పాట్లు కదురమ్యంగా, బహుదా ప్రశంసనీయంగా వుంటాయి. హాలు అలంకరణ, వేదిక అలంకరణ, వచ్చేవారికి అందించే చక్కటి రుచికరమైన ప్రసాదాలు (పూర్తిగా భోజనం చేసినంతగా వుంటాయి ఆ ప్రసాదాలు) ప్రసాదాలు అంటే ఏవో చిన్న దొన్నెలలో ఇస్తారనుకుంటారేమో చక్కగా పళ్ళెంలో ఆత్మారాముడు ఆనందించేంతగా వుంటాయి. ఇక ఈ కార్యక్రమానికి కావలసిన ప్రచారాలు, తెలుగు, ఆంగ్ల పత్రికలో ప్రెస్‌మీట్ల ద్వారా తెలియపరచడం, ప్రకటనలు, వాట్సప్‌లో ఆహ్వానపత్రికలు ఇలా ఒక నెల ముందు నుండీ ఏర్పాట్లు చేస్తారు. శ్రీచాగంటి వారు ప్రవచనం ఎంత గొప్పగా వుంటుందో, దానికి తగ్గట్టుగానే శ్రీకృష్ణారావుగారి నిర్వహణశైలి అంత చక్కగా వుంటుంది. చెన్నైలో జరిగే కార్యక్రమంలో వీరి కార్యక్రమానికి వచ్చినట్లుగా తెలుగువారు మిగిలిన కార్యక్రమాలలో కనిపించరు.

ఇక ఈ సంవత్సరం వీరు ఎన్నుకున్న అంశం 'లక్ష్మీకటాక్షం'. మూడు రోజులు చాగంటివారు ఆ లక్ష్మీకటాక్షాన్ని అందించిన తీరు అద్భుతం. లక్ష్మీకటాక్షం అంటే కనకధారా స్తోత్రమో, లక్ష్మీ అష్టకమో చెబుతూ వాటికి అర్థం వివరణ ఇస్తారనుకున్నా. కాని ఆయన లక్ష్మీకటాక్షం అంటే కేవలం డబ్బు సంపాదన మాత్రమే కాదని, లక్ష్మీకటాక్షం అంటే శాశ్వత సుఖస్థితి అని వివరించారు. ఆగస్టు 2, 3, 4, శుక్ర, శని, ఆదివారాలు జరిగిన మూడు రోజులు కార్యక్రమాలలో ఎలా నడుచుకుంటే లక్ష్మీ అనుగ్రహం కలుగుతుందో చెపుతూ ఏవి చేస్తే లక్ష్మి దూరంగా వెళ్లిపోతుందో వివరించారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం ప్రారంభమైన ప్రవచనాలు, ఆదివారంతో ముగిశాయి. ఆదివారం సాయంత్రం చిరుజల్లు వాన కురియటంతో ఇది శుభసూచకమని తెలిపారు.



దైనందిన జీవితంలో ఎన్ని ఇబ్బందులు, ఒడిదుడుకులు, బరువు, బాధలున్నా ఎవరైతే ధర్మచక్రాన్ని పాటిస్తారో, వారికి లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుందని చెప్పారు. సంపదలు, సుఖ సంతోషాలలో వుండగలుగుటను లక్ష్మీ కటాక్షమని, వివరణతో చెప్పారు. డబ్బు సంపాదించడం కాకుండగా ఆ డబ్బులు ఖర్చుపెట్టడం ధార్మికంగా వుండాలని సూచించారు. ధర్మమార్గాన్ని విడనాడినా లక్ష్మీకటాక్షం దూరమయ్యి అలక్ష్మి దగ్గర చేరుతుందని చెప్పారు. లక్ష్మీకటాక్షం అంటే ఆ తల్లివారి విశేషమైన చూపేనని, ఆ చూపు ఆ తల్లి కన్నుకొసల నుండి చూసే చూపు అని దీనినే పొట్టిచూపు అంటారని వివరించారు. తనకున్న దానితో సంతోషపడుతూ అందులోనే నాలుగు ధర్మకార్యాలు చేస్తూ ఎవరైనా వుంటే వారికి లక్ష్మీదేవి అనుగ్రహం వుంటుంది. అంతర్ సౌచము సత్యవాక్కు, ధర్మబద్ధ జీవనము వున్నవారి వద్ద లక్ష్మి వుంటుందని వివరించారు.

పంచేంద్రియములను అదుపులో వుంచుకొని, సద్గుణములు కలిగినవారికి లక్ష్మి కటాక్షం సిద్ధిస్తుంది. ధనం వుందని అహం వున్నవారి దగ్గర లక్ష్మి వుండదని, సంపద వున్నా అహంకారం లేకుండా వుండాలని, అహంకారం, ధనమదంకు దారితీస్తుందని దాని వల్ల తానే గొప్పవాడినని గర్వం పెరుగుతుందని తద్వారా ఎదుటివారిలోని మంచిని గుర్తించడం తగ్గిపోయి అది అత్యంత ప్రమాదకరమైన పోకడకు గురిచేస్తుందని తెలిపారు. లక్ష్మీకటాక్షం పొందడం ఎంత కష్టమో ఆ పొందిన కటాక్షాన్ని నిలుపుకోవడం అంతకంటే ఎక్కువ కష్టమని చెప్పారు. పదిమంది సాయపడే మంచి పనులను చేస్తూ ప్రతిరోజూ మనం ఈ రోజు ఎవరికైన సాయపడ్డామా అని బేరీజు వేసుకోవాలన్నారు. దీనికి ఉదాహరణ ఇంద్రియ నిగ్రహం కోల్పోవడమే రావణాసురుడి పతనానికి దారితీసిందని చెప్పారు. రావణాసురుడి లంక పట్టణం సంపన్నమైనదని, ఈశ్వరభక్తుడు, సకల శాస్త్రాలు తెలిసిన రావణబ్రహ్మ తన ఇంద్రియాలను నిగ్రహించుకోనందువల్ల తనవారిని, సంపదను, తమ యొక్క గొప్ప గుణాలను వదలుకుని అతని పతనానికి దారితీసిందని వివరిస్తూ చెప్పారు. అలాగే మనిషి కుండవలసిన సద్గుణాలలో దానం చాలా గొప్ప గుణమని తనకున్న దానిలో తాను జీవనం గడుపుతూ అందులో కొంత దానానికి వినియోగించాలని దానివలన పుణ్యఫలాలు సిద్ధిస్తాయని, అవి ఉత్తర జన్మలో ఉన్నతమైన జీవనానికి దారితీస్తాయని తెలిపారు. అలాగే మనకెవరైనా సాయం చేసినా వారి పట్ల కృతజ్ఞతా భావంతో వుంటూ, ఆ సాయం చేసినవారిని తలచుకోవడం ముఖ్యమని తెలిపారు. కృతజ్ఞతా లక్షణం వున్నవారి వద్ద లక్ష్మీదేవి వుంటుందని తెలిపారు.

లక్ష్మీదేవి కటాక్షం ఈ ఆరురూపాలతో కూడుకుని వుంటాయి. అవి సిద్ధలక్ష్మి, మోక్షలక్ష్మి, జయలక్ష్మి, సరస్వతీ, శ్రీలక్ష్మి, వరలక్ష్మి అంటూ ఒక్కొక్క రూపాన్ని గురించి వివరించారు. అలాగే సరస్వతీ అంటే లక్ష్మీ, లక్ష్మీ అంటే సరస్వతీ అని వారిద్దరు వేరు వేరు కారని వారిద్దరూ ఒకరేనని చెప్పారు. కోరికలనేవి ఒక్కొక్క దశలో ఒకలా




మారిపోతాయని ఒకే మనిషి తండ్రి, తాత, కొడుకు, మనవడుగా ఎలా మారిపోతారో అలాగే కోరికలు జీవితంలో తొలుత చక్కగా చదువు రావాలని, తరువాత మంచి ఉద్యోగం లభించాలని, తరువాత పెండ్లి, తరువాత తండ్రి ఇలా కోరికలు మారుతూ వాడిలో ఏ వయసుకు తగ్గట్టు వారి కోరికలు, అవసరాలు పూరు మారుతూ వుంటాయని చెప్పారు. లక్ష్మీ అంటే శుభ్రత అని, శుచి, శుభ్రతగా ఉండాలని ఇప్పుడు చెప్పే ఈ స్వచ్ఛభారత్ అర్థం అదేనని చెపుతూ భార్యాభర్తలు అన్యోన్యంగా వుండడం అప్యాయత అనురాగాలు పెనవేసుకుని వుండడం. ఒకరు గొప్ప ఇంకొకరు కాదు అనుకోకుండా వారిద్దరు సమానస్థాయి అని చెపుతూ వారిద్దరూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని బండికి కట్టే రెండు చక్రాలువలె వారుండాలని, ఇందులో ఒక చక్రం పెద్దది, ఒక చక్రం చిన్నది అయితే ప్రయాణం ఎలా సాఫీగా సాగదో అల్లే ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనుకుంటే సంసారం సాఫీగా సాగదన్నారు. భార్యాభర్తలు ఒకరినొకరు గౌరవించుకుంటూ జీవించడంలో లక్ష్మీకటాక్షం వుంద న్నారు. ఇంటిలో సుఖం, సంతోషం, ఆనందం, సంతృప్తి, చక్కటి వృక్షసంపద, గాలి, వెలుతురు, గోవు లేదా గోపూజ, మంచి గుణగణాలు, ధర్మబద్ధమైన జీవితం ఇవన్నీ పాటిస్తూ వుంటే ఆ దేవత కరుణిస్తుందని అదే లక్ష్మీ కటాక్షమని చాలా చక్కగా ఆ మూడు రోజులు చెప్పారు. అయ్యో అప్పుడే మూడు రోజులు అయి పోయిందా అన్నంతగా ఆయన ప్రవచనాన్ని రక్తికట్టించారు. మూడవరోజు భారతీయ వాహినివారు శ్రీమహాలక్ష్మి అష్టకం రంగుల కరపత్రాన్ని ఆవిష్కరించి అందరికి పంచిపెట్టడంతో భారతీయ వాహిని వారి కార్యక్రమం ఏ ఆటంకాలు లేకుండా విజయ వంతంగా ముగిసింది. మళ్ళీ చాగంటివారిని ప్రత్యక్షంగా చూస్తూ వారి మాటలు వినడానికి సంవత్సరం ఆగాలి అని  కొంతమంది అనుకోవడం విన్న నాకు నిజమేగా అనిపించింది. ●



**భారతీయ వాహినివారు వందన సమర్పణ కార్యక్రమంలో ఈసారి సభలో తమకు ప్రచారంలో సహకారమందించిన ప్రెస్‌వారికి కూడా జ్ఞాపికలు బహూకరించారు. ఆ సందర్భంగా నేను ప్రముఖాంధ్ర తరపున జ్ఞాపిక అందుకుంటూ ప్రవచనానికి ఆలస్యంగా అయిపోయిందని తెలిసినా ఆ కలిసిన రెప్పపాటు కాలంలో గత 25 ఏళ్ళుగా ప్రముఖాంధ్ర పత్రిక ద్వారా ఆధ్యాత్మిక, సాహిత్య రంగాలలో ప్రముఖాంధ్ర చేస్తున్న సేవను మా నాన్నగారు శ్రీగోటేటి శ్రీరామారావుగారి గురించి చాగంటి గారికి గుక్క తిప్పుకోకుండా లెక్కల మాస్టారుగారి దగ్గిర ఎక్కం అప్పజెప్పినట్టు గబగబా చెప్పేశా.**





రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన
“అజంతా”
వక్కపొడి
రవికుమార్ అండ్ కంపెని - చెన్నై

Beautiful City - Beautiful Hotel
DO NOT MISS

Foreverar your Serivice in the Heart of Visakhaparnam
HOTEL Daspalla
Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

# జీ.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

**ఎవరి ప్రేమదృష్టి యందు, పెద్దవారు, చిన్నవారు అన్న భేదబుద్ధి లేకుండా ఉంటుందో అట్టివారి చెంత లోకమంతా విధేయతతో వుంటుంది.**

- స్వామి వివేకానంద



మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2019తో 72 ఏళ్ళు. అప్పట్లో మూడు సంస్థా నాలు కాశ్మీర్ (కాశ్మీర్, జమ్మూ, లడక్) జునాగడ్, హైదరాబాద్ మనలో కలవటం కొంచెం ఆలస్యం అయ్యింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ జోక్యంతో అది సాధ్యపడింది. కాని అప్పటి నెహ్రూగారి జోక్యం వల్ల కాశ్మీర్ వరకు కొంతకాలం పాటు ఆర్టికల్ 370, 35ఎ తాత్కాలికంగా వుండాలని నిర్ణయించడమైనది. అవి రెండు తీసి వెయ్యాలని 3 సార్లు ప్రయత్నాలు జరిగాయి. కాని కుదరలేదు. ఇప్పటికి ప్రస్తుత మోడి ప్రభుత్వం చొరవవల్ల 370, 35ఎ రద్దు జరిగినది. ఈ సంవత్సరము మనకు నిజమైన స్వాతంత్ర్యదినోత్సవం కాని ఇప్పటికి ఆ 150 సంవత్సరాలు పార్టీ వల్ల జరగరానిది జరిగిపోయినట్లుగా ప్రచారం చేస్తోంది. చాలావరకు పార్టీలు, కాంగ్రెస్ పార్టీలు కొంతమంది ప్రస్తుతం నరేంద్రమోడి ప్రభుత్వానికి తమ మద్దతును తెలిపాయి.

లడఖ్ పార్లమెంట్ సభ్యుడు నెమాంగ్ చెప్పినట్లుగా అసలు ఇప్పుడున్న నాయకు లలో ఎంతమందికి కాశ్మీరు సమస్య గురించి క్షుణ్ణంగా తెలుసు. ఈ 370, 35ఎ అంటే ఎందరికి తెలుసు.

ఆర్టికల్ 370 అనేది అప్పటి జమ్మూకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ షేక్ అబ్దుల్లా, నెహ్రూల మధ్య జరిగిన చీకటి ఒప్పందం భారతదేశంలోనే ఏ రాష్ట్రానికి లేనటువంటి ప్రత్యేక ప్రతిపత్తి కాశ్మీర్‌కు లభించింది.

భారతదేశ ప్రజలందరికి ఒకే పౌరసత్వం అయినా 370 ద్వారా కాశ్మీర్ ప్రజలకు రెండు పౌరసత్వాలు. దేశమంతా మువ్వన్నెల జెండా అయినా కాశ్మీర్‌కు ప్రత్యేక జెండా, దేశంలో అన్ని రాష్ట్రాలకు అయిదు సంవత్సరాల కొకసారి ఎలక్షన్ జరిగినా కాశ్మీర్‌లో ఆరేళ్లకొకసారి, ఈ 370ను ఉపయోగించుకుని కాశ్మీర్ ప్రజలు మన జాతీయ పతాకాన్ని, జాతీయ చిహ్నాన్ని దేశ సార్వభౌమాధికారాన్ని ధిక్కరించటం నేరం కాదుట. సుప్రీం కోర్టు తీర్పులు పనిచెయ్యవు. పార్లమెంటు చట్టాలు కొన్ని ప్రదేశాలకు వర్తించవు.. కాశ్మీరి యువతి దేశంలో వేరే రాష్ట్ర పౌరులని పెళ్ళి చేసుకుంటే ఆమెకు కాశ్మీర్ పౌరసత్వం రద్దవుతుంది. కాని పాకిస్తాన్ కుర్రవాడిని పెళ్ళి చేసుకుంటే అతనికి కాశ్మీర్ పౌరసత్వం లభిస్తుంది. ఆర్‌టీఐ చట్టం అక్కడ వర్తించదు. పంచాయితీలకు అధికారం లేదు కాశ్మీర్‌లోని మైనారిటీలకు ఇచ్చే 16% రిజర్వేషన్ (బౌద్ధీయులు, హిందువులు, సిక్కులు) అక్కడ అమలు కావడం లేదు. అక్కడ మనమెవరం ఆస్తులు కొనలేము. కాని వారు భారతదేశంలో ఎక్క డన్నా ఆస్తులు కొనవచ్చు. కాశ్మీర్ పౌరసత్వం కోసం పాకిస్తాన్‌వారు ఇక్కడ అమ్మాయిలను వివాహం చేసుకుంటున్నారు.

కొన్ని సంవత్సరాలుగా అక్కడి ఇస్లామీయులు కాశ్మీరి పండిట్లను క్రూరంగా హింసించి వారిని అక్కడ నుండి తరిమి వేసారు. వారి గురించి పట్టించుకున్నవారు కాని, ఎందుకిలా అయ్యిందని అడిగేవారు కాని లేరు. ఇన్నాళ్ళు వోటు బ్యాంక్ రాజకీయం నడిచింది. దీనికి కారణం హిందూ అనైక్యతే. మనం కులాలుగా విడిపోయి స్వబుద్ధి, స్వంత తెలివితేటలు లేకుండా ఎవరెలా చెబితే అలా విని మనం కూర్చునే కొమ్మను మనకు నీడనిచ్చిన చెట్టును నరుక్కున్నాం.

ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్య ఏవిటో వివరిస్తూ కొన్ని కఠినమైన చర్యలు తీసుకుంది. ఇన్ని రోజులు సమస్య ఏవిటో తెలియనివారికి తెలియజేసింది. అయినా చెవిటివారిగా వున్నామా? మనకెందుకులే అనుకున్నామా? మనకు అందరూ కావాలి. అందరూ కలిసుండాలి. కాని అవతలివారు అలాగే అనుకోవాలి. రెండు చేతులు కలిస్తేనే విజయం. కాశ్మీర్ అంతా కాశ్మీరు మాత్రమే కాదు, జమ్మూ, కాశ్మీర్, లదాఖ్ మొత్తం 24 జిల్లాలో, 10 జిల్లాలే కాశ్మీర్ అందునా నాలుగు జిల్లాలోనే తీవ్రవాదం ఎక్కువ ఆ నాలుగు జిల్లాలవారు 24 జిల్లాలను శాసిస్తూ భారత ప్రభుత్వానికి తలనొప్పుయి కూర్చున్నారు. మనం ఎంత పోగొట్టుకున్నాము. డబ్బులు సరే వనరులు, కాశ్మీరులోయ అందాలు, పర్యాటకం పూర్తిగా నిషేధం అయ్యింది. అమరనాథ యాత్ర భయంతో చేసుకోవలసి వస్తూంది. ఆగస్టు 15 అక్కడ మన జెండా ఎగరడం కష్టమే. ఇవన్నీ అవసరమా!

ప్రస్తుతం దీనికో కొత్త కోణంలో పరిష్కారం లభించబోతోంది. మనందరం ఐక్యతగా వుండి ప్రభుత్వాన్ని సమర్ధించడం భారత పౌరుడిగా మన కర్తవ్యం.

ఒక దేశానికి, రెండు ప్రధానులు, రెండు చట్టాలు, రెండు జాతీయ పతాకాలు వుండకూడదు. సమానత్వం అంటే ఈ వేర్పాటువాదం ఎందుకు. ప్రతి భారత పౌరుడు సమానమే! భారతమాతకి జై. జైహింద్!



ఈయన కె.పరాశరన్, సుప్రీంకోర్టు న్యాయ వాది. అయోధ్యకేసుపై సుప్రీం కోర్టులో రాముని తరపు వాదనలు వినిపిస్తున్న రామభక్తుడు. ఈయన వయస్సు 91 ఏళ్ళు. రోజువారీ వాదనలలో 11 గంటలపాటు నిల్చుని వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు జడ్జీలు కూర్చుని వాదనలు వినిపించమన్నాసరే, కోర్టుపైనా మరియు జడ్జీలపైనా ఉన్న గౌరవంతో తాను నిలుచునే వాదనలు వినిపిస్తానని తెలియజేసారంటే ఆయన క్రమశిక్షణ, వృత్తిపట్ల అంకితభావం మనకు అర్థమవు తున్నాయి. ఇంకొక ముఖ్యవిషయమేమంటే 11 గంటలపాటు వాదనలు వినిపించడానికి ఆయన ఎంత హోమ్‌వర్క్ చేసి ఉంటారో ఆలోచించండి. ఆయనకు రామభక్తులంతా శతకోటి ధన్యవాదాలు సమర్పించుకోవాలి. ఆ శ్రీరామచంద్ర మూర్తి ఆయనకు, ఆయన కుటుంబానికి సకల శుభాలు కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను.

# ప్రముఖాంధ్ర రజతోత్సవ సంచికకు ఎదురుచూడండి

**ఈ 2019వ సంవత్సరంలో ప్రముఖాంధ్రకు 24 ఏళ్ళు పూర్తయ్యి 25వ సంవత్సరంలోకి అడుగిడింది. ఈ సందర్భంలో ఒక ప్రత్యేక సంచికను తీసుకురావాలని సంకల్పించాం. శ్రీగోటేటి శ్రీరామారావుగారి మానస పుత్రిక, ఆయన నిరంతరం శ్రమించి వయోభారాన్ని కూడా లెక్కచెయ్యకుండా ఆయన తెలుగువారి పట్ల, తెలుగు భాష పట్ల పడిన తపన, తపః ఫలమే ఈ ప్రముఖాంధ్ర. రజతోత్సవ ప్రత్యేక సంచికకు ప్రముఖాంధ్రుల విశేషాలను త్రిలింగదేశంలో విరాజిల్లిన ధార్మిక సంస్కృతిని, విపులంగా, మే మెరిగినంత విశదంగా, చిత్రరవులతో మీమీ అమూల్య రచనలను, ఈ 24 సంవత్సరాలలో ప్రముఖాంధ్రలో మీరు పొందిన అనుభవాలు పంపించండి. అంతేకాదు మీరు కూడా చందాదారులుగా రూ.2116ను పంపిస్తూ మీరు మరొక్కరిని ఇంకో రూ.2116లను చేర్పించగలరని ఆశిస్తున్నాను. ప్రపంచమంతా ప్రముఖాంధ్రుల మయం కావాలి. ప్రముఖాంధ్ర తేజం ప్రపంచమంతటా వెల్లివెరియాలి.**